శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంపూర్ణ గ్రంథావళి.

# గాలికబుర్లు


సేకరణ

**శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి**

పరిష్కర్త

**ఆచార్య పి. నరసింహారెడ్డి ఎం.ఏ, పిహెచ్.డి.**
**విశ్రాంతాచార్యులు**



**ప్రచురణ**

**శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం**

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**

**2015**

# GALI KABURLU

by Sri Veturi Prabhakara Sastry.

T.T.D. Religious Publications Series No.

© All Rights Reserved

First Edition 2015

Copies : 1000

Price.Rs...............

Published by

Dr. D. Sambasiva Rao I.A.S.
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati -517 501

D.T.P. SVPSVP., T.T.D. Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams, Press.
Tirupati.

# విషయసూచిక

| | |
|---|---|
| 1. ముందుమాట | i |
| 2. నివేదన | ii |
| 3. ఆముఖం | iii |
| 4. గాలికబుర్లు ఆంశిక విభజన | 1-61 |
| 1. బిరుదువర్గం | 1-2 |
| 2. జాతివర్గం | 2-4 |
| 3. అవయవవర్గం | 4-8 |
| 4. జంతువర్గం | 8-11 |
| 5. నిందావర్గం | 11-18 |
| 6. ప్రశస్తివర్గం | 18-24 |
| 5. అనుబంధం (శాస్త్రిగారి మూలవ్యాసం) | 25-36 |
| 6. అకారాదిక్రమపట్టిక | 38-61 |

# ముందుమాట

చాలామంది పండితులచే నిరాదరణకు గురి అవుతున్న కాలంలో సహజసుందరమైన జానపదసాహిత్యాన్ని సేకరించి భావిపరిశోధకులకు కావలసిన ముడిసరుకును అందించిన జానపదవాఙ్మయోద్ధారకులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. జానపదులనాలుకలపై నానుతున్న సామెతలను, పలుకుబళ్ళను, జాతీయాలను, పొడుపుపద్యాలను, చాటుధారలను సేకరించి పత్రికల్లో వ్యాసాల రూపంలో వారు ప్రచురించారు. తమ సేకరణవిషయాన్ని గూర్చి, "భాషాసస్యపు పంటలలో ఇదివఱకు సేకరముగాక గాలికి కొట్టుకొనిపోతూ ఉండే చెదురుడు, రాలుడు, పరిగగింజలను బిచ్చగాడనై ఊళ్ళూనాళ్ళూ తిరుగుతూ. ముప్పైయేళ్ళనుండి ఎక్కడపడితే అక్కడల్లా యేరుకు తెచ్చుకుంటూ ఉన్నాను" అని చెప్పుకున్నారు. అంటే జానపదసాహిత్యంపై వారికి గల మక్కువ ఎలాంటిదో మనం తెలుసుకోవచ్చు. శాస్త్రిగారు శిష్టసాహిత్యాన్ని ఎంతగా ఆదరించి సేవచేశారో అంతే ఆదరణను, సేవను జాపదసాహిత్యంపట్ల చూపారని తెలుస్తుంది. పిల్లలకు సంబంధించిన గేయాలను సేకరించి "బాలభాష" పేరుతో 1930వ సంవత్సరంలో భారతి పత్రికలో ప్రచురించారు. విశ్వవిద్యాలయాలు, సాహిత్యసంస్థలు, సాహిత్య పరిషత్తులు చేయాల్సినపనికి శాస్త్రిగారు పునాదివేసి భావిపరిశోధకులకు మార్గదర్శకులయ్యారు.

ప్రస్తుతం శాస్త్రిగారు సేకరించి పత్రికల్లో ప్రచురించిన "గాలికబుర్లు" అనే వ్యాసంలోని జానపదసాహిత్యాంశాలు పరిశోధకులకు ఉపయోగపడేట్లు గ్రంథస్థం చేయబడ్డాయి.

ఆచార్య పి. నరసింహారెడ్డిగారు వ్యాసాన్ని పరిశీలించి పరిష్కరించగా, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం దానిని అచ్చువేసింది. జనజీవనానికి సంబంధించిన సాహిత్యవిషయాలు ప్రజలకు సుపరిచితములే కావున చదువరులు ఈ గ్రంథాన్ని తప్పక చదివి ఆదరించగలరని భావిస్తున్నాం.

**సదా శ్రీవారిసేవలో**

**శ్రీ కార్యనిర్వహణాధికారి**

# నివేదన

శిష్టసాహిత్యప్రభావం సమాజంపై బాగా ఉన్న రోజుల్లో జానపద సాహిత్యంపట్ల ఆసక్తిని కనబరచడం చాలా కష్టమే. అయినా కొందరు జానపదుల పట్ల, వారిభాషాసాహిత్యాలపట్ల ఆసక్తిని చూపేవారు ఉండేవారు. కొందరు స్త్రీలపాటలను మాత్రమే సేకరించి ప్రచరించారు. మరికొందరు సామెతలను, పలుకుబళ్ళను, నుడికారాలను, పొడుపుకథలను సేకరించి ప్రచురించారు. అలాంటి వారిలో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పేర్కొనదగిన వారు. ప్రభాకరశాస్త్రిగారికి జానపదసాహిత్యమంటే ఎక్కువమక్కువని వారిమాటలే తెలియ జేస్తాయి. "చవులొలుకు పలుకుబళ్ళు, పాటలు, పదాలు, కథలు, గాథలు, సామెతలు ఇత్యాదులు పెక్కులు అపరిశోధితములై, అముద్రితములై లోకము వాకులందే పుట్టుచూ గిట్టుచున్నవి. అట్టివానిని పరిశోధించుటలోను, సేకరించుటలోను నాకు కోర్కె కొండంత" అని చెప్పుకొన్నారు. 1911లోనే కాటమరాజుకథకు సంబంధించిన "ఎరగడ్డ పోట్లాట"ను పత్రికల్లో ప్రచురించారు.

శ్రీశాస్త్రిగారు ప్రాచీనసాహిత్యంతోపాటు జానపదసాహిత్యాన్ని సమానంగా ఆదరించేవారు. వారు ఎక్కడకు వెళ్లినా, ఆయా ప్రదేశాల్లో ప్రజలు మాట్లాడుకొనే భాషను పరిశీలించి, వాటిని సేకరించుకొని వచ్చి పత్రికల్లో వ్యాసాలు వ్రాసేవారు. అలా ప్రచురింపబడిన వ్యాసమే గాలికబుర్లు వ్యాసం. శాస్త్రిగారు పలుకుబళ్ళకే గాలికబుర్లు అనిపేరు పెట్టారు. గాలికి ఉన్నంతవేగం, వ్యాప్తి వాటికి ఉండడం ఒక కారణం కావచ్చు. 'గాలికబుర్లు' అనే వ్యాసాన్ని ఆచార్య పి. నరసింహారెడ్డిగారు పరిష్కరించి చక్కని పీఠికను వ్రాసి గ్రంథానికి రూపకల్పన చేశారు. ఆ గ్రంథాన్ని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం పక్షాన ముద్రించడం సంతోషదాయకం. ఇది జానపదవిజ్ఞాన పరిశోధకులకు ఉపయోగపడగలదని భావిస్తున్నాను. దీన్ని పరిష్కరించిన ఆచార్య పి. నరసింహారెడ్డిగారిని ముద్రణకు సిద్ధంచేయడానికి శ్రమించిన పీఠం సిబ్బందిని అభినందిస్తున్నాను.

సదాశ్రీవారిసేవలో
ప్రత్యేకాధికారి

# ఆముఖం

శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు (1888–1950) పరిశోధన పరమేశ్వరుడు. పరిష్కరణ సార్వభౌముడు. భాషాశాస్త్రవేత్త. ఆచార్య యస్వీ జోగారావుగారు శ్రీ వేటూరి వారిని ప్రస్తుతించిన పద్యాన్ని తిలకించండి.

సీ॥ ఆంధ్రభాషా మహాన్యగ్రోధశాఖల
గండభేరుండ సంగతుల ప్రబలి
శబ్దశాస్త్ర నిఘంటు సాలమూలమ్ముల
లకుముకిపిట్టలీలలఁదనర్చి
తాళపత్రగ్రంథ తామ్రశిలాశాస
నామ్రపాళి పికాలపాళిఁబొనరి
ఛందఃకవిత్వ రసాలవల్లరులలో
కేకి భంగిమల కేకిసలుగొట్టి

తే॥ వాఙ్మయేతిహాసారామ వాటికలను
పర్యటించు పరిష్కార పంచశరుఁడు
చారు పరిశోధన పరమేశ్వరుఁడు పీఠి
కా వసంతుఁడు – వ్యాఖ్యాన గంధవహుఁడు.

వేటూరి వారి 'గాలికబుర్లు' గ్రంథాన్ని గురించి చెప్పబోయేముందు వారి భాషావేత్తృత్వాన్ని ప్రశంసించడం అప్రస్తుతం కాదు.

ఆంధ్రభాష అనేది ఒక మర్రిచెట్టయితే అందులో విహరించే గండభేరుండ పక్షి వేటూరివారు. శబ్దశాస్త్రం, నిఘంటువులు అనే మద్ది చెట్టును తొలిచే లకుముకి పిట్ట వేటూరి వారు. పరిశోధన పరమేశ్వరుడు వేటూరి వారు.

వేటూరి ప్రభాకరశాస్త్రి గారిని గురించి మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు అన్నమాటలు ఈ సందర్భంలో స్మరణీయాలు.

"భాషా విషయములో పరిశోధన, శాసనవిషయములో పరిశోధన, చరిత్ర విషయములో పరిశోధన – నాకు చూడగా శ్రీ ప్రభాకరశాస్త్రిగారు చేసినది పరిశోధనే. మూర్తీభవించిన పరిశోధన ఆయన"

శబ్దాన్ని గురించి 'దండి' వాక్కు లివి:

"ఇద మంధతమః కృత్స్నం జాయేత భువనత్రయమ్
యది శబ్దాహ్వయం జ్యోతి రాసంసారం న దీప్యతే"

శబ్దం అనే జ్యోతి లేకున్నట్లయితే అంధ తమస్సులతో ముల్లోకాలు నిండి ఉండేవి అని పై శ్లోక భావం.

శబ్దతత్వం తెలియాలంటే ఏయే అంశాలు పరిశోధకునిలో అత్యవసరమో విమర్శకులు ఇలా తెలిపారు. బహుభాషా పరిజ్ఞానం, చారిత్రకావగాహనం, రీతి, సంప్రదాయాభిజ్ఞత, సారూప్య భాషా పరిశీలనం, సద్యఃస్ఫురణ, శాస్త్రీయదృష్టి అనే అంశాలు అత్యావశ్యకాలు. వీటన్నిటి సమాహారరూపమే వేటూరి వారు. కాబట్టే ఆయన గొప్ప శబ్దతత్వ వేత్తగా పేరు గడించారు.

వేటూరివారి శబ్దార్థపరిశోధన పలువిధాలుగా సాగిందని పరిశోధకుల అభిప్రాయం.

1. ప్రాచీన ఆంధ్రకావ్యాల్లో అర్థం తెలియరాని శబ్దాలకు అర్థాలు నిర్ణయించి చెప్పడం.
2. 'తెలుఁగు మెఱుఁగులు' అనే పేరిట కొన్నింటిని వెలికి తీసి వాటి అర్థాలను తెలపడం.
3. తాము పరిష్కరించి, ప్రచురించిన కావ్యాలలో గహనాలు అయిన శబ్దాలను గుర్తించి తెలపడం.
4. లోకవ్యవహారంలో నలుగుతూ ఉన్నా- నిర్దుష్టంగా అర్థం తెలియని వాటికి సరైన అర్థనిర్ణయం చేయడం.
5. ప్రాచీనాలైన శాసనాలలో ప్రసక్తాలైన మాటలకు అర్థవివరణ చేయడం.
6. గ్రంథగ్రంథులను విడదీయడం.
7. అపూర్వ ప్రయోగాలకు, ఏక ప్రయోగమాత్ర శరణ్యాలు అయ్యేవాటికి కూడా అర్థాలు తెలపడం.



8. ప్రహతంగా ప్రజల నాలుకలమీద నలుగుతూ ఉండేవి, ఉన్నవే అయినా- అర్థం కొరుకుడుపడని వాటికి 'వింత నిఘంటువులు' అనే వ్యాసంలో వివరణ ఇవ్వడం.
9. జనుల నోళ్ళలో నాని రూపుచెడిన శబ్దాల యొక్క మూల స్వరూపాలను గుర్తించడం.
10. కొన్ని పదబంధాలకు మూలముట్టుగా అర్థాలు తెలిపి వ్యాఖ్యానించడం.
11. నిఘంటువులలో ఇచ్చిన అర్థాలు సరైనవి కావని తోచినప్పుడు సప్రమాణంగా అర్థనిరూపణ చేయడం.

అర్థనిర్ణయసందర్భంలో శాస్త్రదృష్టి, సత్య నిరూపణ వారి ఆయువు పట్టు.

కొన్నిచోట్ల చెప్పిన అర్థం తన ఊహామాత్రమే అని తెలిపి- శాస్త్రిగారు తర్వాతి కాలంలో బలవత్తర సాధనాలు దొరికినపుడు సరైన అర్థాలు తెలిపే వారు.

ఒకవేళ తాము పొరబడినట్లయితే - ఇతరులు ప్రమాణ సహితంగా నిరూపించినపుడు కృతజ్ఞతలతో అంగీకరించేవారు.

ఈ సందర్భంలో వారు కొన్ని పదాలకు చేసిన అర్థనిర్ణయాన్ని తెలుసు కుందాం.

**ప్రాతవడ్డ మాటలు:** ఈ సమాసం అల్లసాని పెద్దన మనుచరిత్రలోనిది. పలువురు పలుమారు ప్రయోగించి ఉచ్ఛిష్టాలయిన మాటలను 'ప్రాతవడ్డ మాటలు'గా శాస్త్రిగారు అర్థ నిర్ణయం చేశారు.

**తాడిడి ఫలంబుగొనుట :** దీని భావం దీర్ఘాయువుగా ఉండడం. తాడిగింజ నాటి అది పెద్దదయి ఫలించినపుడు ఆ పండు తినడం అంటే అంతవరకు దీర్ఘకాలం జీవించడం. ఈ పదానికి కేయూరబాహు చరిత్ర (4ఆ. 122) లోని ప్రయోగాన్ని శాస్త్రిగారు చూపారు.

ఈ సందర్భంలో మనుచరిత్రలోని ఒక ప్రసిద్ధపదానికి శాస్త్రిగారి

అర్థవివరణను తిలకించండి.

'వరణాతరంగిణీ దరవికస్వరనూత్న

కమలకషాయగంధము వహించి' అనే పద్యంలో
ప్రత్యూష పవనాంకురములు పైకొనువేళ

**'వామనస్తుతి పరత్వమున లేచి'** – అని ప్రయోగం. పూర్వ వ్యాఖ్యానాలలో ప్రవరుడు 'వామనమూర్తి స్తోత్రం మీద ఆసక్తిచేత' అని వివరించబడింది.

కానీ, వేటూరివారు **'వామనస్తుతి'** అంటే **'దధి వామన స్తోత్రం'** అనే స్తోత్రగ్రంథం అని తెలిపి – కృష్ణరాయలు తెల్లవారు జామున లేవగానే దధి వామన స్తోత్రం చేసేవారని రాయవాచకాన్ని ప్రమాణంగా చూపించారు. దధివామనుడు అంటే పెరుగు తినే బాలకృష్ణుడు అని అర్థం. ఇది 'తెలుగు మెఱుగులు' లోనిది.

**'వింత నిఘంటువులు'** అనే వ్యాసంలో శాస్త్రిగారు కొన్ని ప్రయోగాలకు అర్థాలను చూపారు

**రఘుకులాన్వయ రత్నదీపం:** ఇది లోకంలో ప్రచారంగా వినిపించేమాట. అయినా 'అన్వయ రత్నదీపం' అనే పదానికి అర్థం పొసగడం లేదు.

శాస్త్రిగారు 'అన్వయస్తు సముద్రస్స్యాత్, రత్నదీపశ్చ చంద్రమాః" (రఘుకులం అనే సముద్రానికి చంద్రుడయినవాడు)అని దీన్ని సమన్వయించారు.

**గ్రంథగ్రంథులు**: వేటూరివారి భాషాపరిశోధనలో 'గ్రంథగ్రంథి విభేదనం' ఒక ప్రముఖమైన అంశం. ముడులు విప్పడానికి వీలుగాని ఇలాంటి గ్రంథగ్రంథులు తెలుగుకావ్యాలలో అడపాదడపా కనిపిస్తుంటాయి.

శ్రీనాథుని భీమఖండంలో "మనకు నిజమయె నలచందమామఘుటిక' అనే ప్రయోగం ఉంది. దీనికి మూలంగా "శశాంక ఘుటికా కథా" అని ఉంది.

శాస్త్రిగారు ఈ పదాన్ని ఇలా వివరించారు. మారాం చేసే పిల్లలకు, 'చందమామ రావే' అని తల్లులు పాడుతూ ఉంటే తమకు ఏవో తినుబండారాలు తెస్తారని పిల్లలు గుటకలు మ్రింగుతూ ఊరకుంటారు. ఇది శశాంక ఘుటిక కథ.



దీనికి శాస్త్రిగారు మరో ప్రయోగం చూపారు. 'చందమామ గుటకల్ వినుమీ పసి కట్టిపెట్టు, ఇది విష్ణుపురాణం లోనిది. చందమామ ఏదో తెచ్చి పెడుతుందని భావిస్తూ పిల్లలు గుటకలు మ్రింగుతూ చూస్తూ ఉండడం అని అర్థం చెప్పబడింది.

తారాశశాంకంలో 'చందమామ గ్రుక్కిళ్లు' అనే ప్రయోగం కూడా ఉంది. అయితే 'గుటిక' 'ఘుటిక'కు తెలిగింపు కాదు. శబ్ద రత్నాకరంలో ఉండే 'అధరామృతం' అనే అర్థం సరైనది కాదని శాస్త్రిగారు తేల్చారు.

**శాసనగత శబ్దాలను గురించిన ముచ్చట కొంత:**

వేటూరి వారు లక్ష్మీపుర శాసనాన్ని ప్రకటించినపుడు మల్లంపల్లివారు ఇలా ప్రశంసించారు.

"అరవము, తెలుగు, కన్నడములలోని పరస్పర సంబంధము పరిణామము తెలుసుకొనుటలో ఆయనకు కుతూహలమెక్కువ. అందువల్ల నన్నయకు పూర్వపు తెలుగు శాసనములు ఆయనను ఎక్కువగా ఆకర్షించినవి. ఒక్కొక్క పదస్వరూపమునకు, దాని అర్థమును నిరూపించుటలో దానిని బహుకోణములనుండి పరిశీలించును. అందువల్లనే ఆయన తెలిపిన అర్థమును, పదస్వరూపమును త్రోసివేయుట కష్టము."

అంతేగాక, "శాసనములలో మాత్రమే కాననగు తెలుగుపదములు కొన్నింటికి ఇతర ద్రావిడభాషాపరిచయజ్ఞానమున అర్థము సాధించినారు" అని కూడా మల్లంపల్లి అభిభాషణం.

అహదనకర శాసనంలోని 'వడవరు' అనే శబ్దాన్ని 'ఉడయవర్' అనే ద్రవిడపదంనుండి వచ్చిందని దానికి వేల్పు, స్వామి అనే అర్థాలని, ఈ పదం ప్రాయికంగా ఈశ్వరునికే చెల్లుతుందని వేటూరివారు అర్థనిర్ణయం చేశారు. అలాగే అరి, అరిగాపు అనే శబ్దాలకు 'భూమిపన్ను', రైతు ధాన్యరూపంలో

రైతునుండి తెచ్చి ఇచ్చే కాపును 'అరిగాపు' అంటారని శాస్త్రిగారు వివరించారు.

**పరిష్కృత గ్రంథస్థ పదాలు:**

బసవపురాణము, క్రీడాభిరామము కావ్యాలను పరిష్కరించి వ్రాసిన పీఠికలలో – బసవపురాణంలో 198 పదాలకు, క్రీడాభిరామంలో 65 పదాలకు అర్థవివరణ చేశారు. బసవపురాణంలోని చాలా పదాలను గురించి శాస్త్రిగారు ఇలా వ్రాశారు.

"సోమనాథుడు ప్రయోగించిన భాష ప్రాచీనత చేతను, కర్ణాటాంధ్రముల కూడలిపట్టున వాడినదగుటచేతను – మరియు సోమనాథుని బహుభాషా పరిజ్ఞానము చేతను, వైలక్షణ్యము గాంచి నేడు మధ్యాంధ్రదేశస్థులయి– కర్ణాట ద్రావిడభాషా పరిచయ మించుకయు పొందని వారికి కొంత వింత గొల్పుచు కొన్ని పట్టుల కొఱకబడనిదై యుండును." ఇవి బసవపురాణ పీఠికలో శాస్త్రిగారి మాటలు.

**చోళవాళి, వేళవాళి** అనే పదాలకు శివతత్త్వసార పీఠికలో కొమర్రాజు వేంకట లక్ష్మణరావుగారు ఇలా అర్థనిర్ణయం చేశారు. **'చోళవాళి'** అంటే 'చోళరాజ్యం'. వేళవాళి అంటే కాలపాళి అంటే 'కాలునిరాజ్యం'. అయితే అర్థం స్పష్టం అనడానికి వీలులేదని ఆయనే అన్నారు. రైసుదొర కూడా ఇలాగే భావించాడు.

కానీ, శాస్త్రిగారు 'చోళవాళి' అంటే ఋణం లేక విశ్వాసం అని –రన్న, కర్ణపార్య, కుమారవ్యాసుల కన్నడ ప్రయోగాలు ఆధారంగా నిర్ణయించారు. **చోళవాళి:** జొన్నలకయిన అర్థం (జీతాలు ఇచ్చినందుకు చేసిన సేవ) **వేళవాళి:** జీవితకాలానికి అయిన నిర్ణయం. ఆ కాలంలో రాజసేవకులకు ఇచ్చే జీతాల పద్ధతి జొన్నలు ఇవ్వడం. 'చోళం' అంటే జొన్నలు. 'వాళి' అంటే ఏర్పాటు. నన్నెచోడుడు "జొన్నలు గొన్న ఋణంబు నీగెదన్" అని ప్రయోగించాడు. ఇంత లోతుగా పరిశీలించి వేటూరివారు అర్థనిర్ణయం చేశారు.

ఇలాగే **'బ్రహ్మపురులు'** అంటే దేవాలయాలలోని స్వస్తివాచక బ్రాహ్మణులు అని అర్థనిర్ణయం చేశారు.



క్రీడాభిరామ కావ్యపీఠికలో శాస్త్రిగారు చూపిన పదాలు చాలామట్టుకు నిఘంటువులకు ఎక్కనివే.

**అడియాలము:** అడి+ ఆలము: అడుగుపెట్టిన చోటున పల్లంగా ఏర్పడిన పాదచిహ్నం. ఈ పదం తమిళంలో ఉంది. ద్రవిడ భాషాపరిజ్ఞానం వల్లనే శాస్త్రిగారు ఈ అర్థం సాధించారు.

**ధర్మదార**: యుద్ధాంత జ్ఞాపకంగా ఊదే బాకానే 'ధర్మదార' అంటారు. దీనిని ఊదిన తర్వాత యుద్ధం చేయరాదు. రెండు పక్షాలు వైరం విడిచి ధర్మంతో ప్రవర్తించాలి. ఏదైనా ఒక పక్షం గెలిచినట్లైతేనో, ఉభయ పక్షాలకు విశ్రాంతి కావలిస్తేనో ధర్మదార ఊదుతారు. ఈ అర్థం సాధించడానికి వేటూరి వారు సౌగంధికాపహరణం, రఘునాథాభ్యుదయములనుండి ప్రయోగాలు ఉద్ధరించి చూపారు. చేబ్రోలు శాసనం, బసవపురాణాలను చూడాలని నిర్దేశించారు.

శాస్త్ర సంబంధి పదాలకు కూడా శాస్త్రిగారు సముచితమైన అర్థనిర్ణయం చేశారు.

**'జీవగట్ట'** అనే శబ్దానికి జీవనౌషధం అని శబ్దరత్నాకరంలో చెప్పబడింది. అది సరిగాదని శాస్త్రిగారు ఇలా నిరూపించారు.

"విపులతరంబగు వీణ తానది యెంత

కారణంబగు జీవగట్ట యెంత"– ఇది పాల్కురికి సోమనాథుని చతుర్వేదసారం లోనిది.

అలాగే 'శృతికి నుత్కర్షంబు చూపంగవలయుచో చెవిత్రాడు బిగియించు జీవగట్ట' – ఇది క్రీడాభిరామ ప్రయోగం. ఈ శబ్దం సంగీతశాస్త్రంలోనిది. నాచన సోముని 'ఉత్తరహరివంశానికి లఘుపీఠికను రచిస్తూ **'గండారపు బొమ్మ'** అనే పదానికి ఇతరులు వేర్వేరు అర్థాలు సూచించగా శాస్త్రిగారు **'దృష్టిబొమ్మ'** అని అర్థనిర్ణయం చేశారు.

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు సంస్కృత మేఘసందేశ కావ్యాన్ని అనువదిస్తూ **'మొయిలు రాయబారము'** అని పేరు పెట్టారు. దాన్ని వేటూరి

వారు చక్కగా సమర్థించారు. 'మేఘసందేశం' లేదా 'మేఘదూతం' అనే సంస్కృత నామంలోని 'సందేశం', 'దూతం' అనే పదాలకు **'రాయబారం'** అనే పదం సరిపోతుందా? అని చర్చించి, అది సరైనదేనని నిర్ణయించారు.

శృంగారనైషధంలోని శృంగార సందేశాన్ని శ్రీనాథుడు 'రాయబారం' అని పేర్కొన్నాడు అని సమర్థించారు. ఉదా॥ ఉన్మాదులు సంఘటింపఁగ సమర్థులె యెందును రాయబారముల్ (4-95) అని ప్రయోగం.

పాల్కురికి సోమనాథుడు ప్రయోగించిన వైరి సమాసాలను వేటూరివారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. వాటిలో ఉదాహరణకు కొన్ని: దీప గంభంబులు, చౌదళాబ్జంబు (నాలుగురేకుల తామరపువ్వు), నిత్యనేమము, సర్వాంగ కచ్చడము, భక్తకూటువలు, మజ్జనబావి, తవనిధి (తపోనిధి) తవరాజు (తపోరాజు) ధర్మకవిత మొ॥నవి.

ఇలా వేటూరివారు, ముప్పై పైచిలుకు ప్రాచీన కావ్యాలలోని, శాసనాలలోని పదాలను పరిష్కరించే సందర్భాలలో వందలాది పదాలకు అర్థనిర్ణయం చేసి భాషాసేవ చేశారు.

సమకాలంనాటి భాషకు వేటూరివారు చేసిన సేవకు ఒక తార్కాణమే 'గాలికబుర్లు' అనే ఆయన రచన.

వేటూరి వారు 1944 జనవరి, ఫిబ్రవరి, జూన్ మాసాలలో ఆంధ్ర పత్రిక ఆదివారం పత్రికల్లో కొన్ని వందలు తెలుగు పలుకుబళ్ళను ప్రకటించారు. అవి 'గాలికబుర్లు' అనే శీర్షిక క్రింద ప్రచురితం అయ్యాయి. ఇవి వ్యాసమంజరి, మణిమంజరి గ్రంథాలలో పునర్ముద్రించబడ్డాయి (వ్యాసమంజరి) పు- 137-148.

తాము సేకరించిన గాలికబుర్లు గురించి వేటూరివారు ఇలా చెప్పారు. "పాటలు, పదాలు, పొడుపుకథలు, సామెతలు, పలుకుబళ్ళు, నానుళ్ళు, దేశీయములు, నుడికారములు, జాతివార్తలు, చమత్కారములు, చాటుధారలు, లక్షణోదాహరణములు మొదలయిన వాటిని భాషా సస్యపు పంటలలో ఇది వఱకు సేకరము గాక గాలికి కొట్టుకొని పోతూఉండే చెదరుడు, రాలుడు, పరిగ గింజలను బిచ్చగాడనై ఊళ్ళూ నాళ్ళూ తిరుగుతూ ముప్పై ఏళ్ళ ముందు నుండి ఎక్కడపడితే అక్కడల్లా ఏరుకు తెచ్చుకుంటూ ఉన్నాను." అని వేటూరివారు రాస్తూ - సామెతలను శ్రీచిలుకూరి నారాయణరావు గారికి పంపుతున్నట్లు, పలుకుబళ్ళు తమ వద్దనే ఉన్నట్లు రాశారు.



ఆ పలుకుబళ్ళను, నానుళ్ళను, లబ్జులను, పలుకుగుత్తులను తాను అకారాదిగా కాకుండా అమరంలో మాదిరిగా వర్గాలకింద ఇస్తున్నానని చెప్పారు. వాటిలో- బిరుదువర్గం, జాతివర్గం, అవయవవర్గం, జంతువర్గం, నిందావర్గం, ప్రశస్తివర్గం, ఊళ్ళమీద అనే వాటిని 'గాలికబుర్లు' అనే ఈ వ్యాసంలో ఇచ్చారు. ఆయా పదాలను కార్డుల్లో రాసి ఉంచారు. ఇది పుస్తకరూపంలో ప్రస్తుతం అచ్చుకాబోతూ ఉంది.

❊ ❊ ❊

## 1. బిరుదువర్గము :

శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు సేకరించి ప్రచురించిన 'గాలికబుర్లు'లో బిరుదువర్గము, జాతివర్గము, అవయవ వర్గము, జంతువర్గము, నిందావర్గము, ప్రశస్తివర్గము అని ఆరు వర్గాలున్నాయి. అందులో మొదటివర్గం 'బిరుదువర్గము' అనేది. బిరుదులు గౌరవాన్ని సూచించేవి. ఇవి వ్యక్తుల పేర్ల చివర చేర్చబడి ఆ వ్యక్తి హోదాని, పాండిత్యాన్ని, కళను, కులాన్ని, వృత్తిని, పూజ్యతను, వాత్సల్యతను సూచిస్తుంటాయి.

వేటూరివారు ఆ వర్గం కింద సూచించిన ఆరోపాలను అధికార బిరుదులు, పండిత – బోధనా బిరుదులు, కళా బిరుదులు, కులవృత్తి బిరుదులు, పూజ్య – వాత్సల్య బిరుదులుగా విభజించి – వాటికి సంబంధించిన ఆరోపాలను చేర్చడం జరిగింది.

అధికారబిరుదులలో రాజ్యానికి సంబంధించి, గ్రామానికి సంబంధించి, జాగీరుకు సంబంధించి, జమీనుకు సంబంధించిన వివిధ హోదాల బిరుదులు ఇవ్వబడ్డాయి. పూర్వకాలపు 'రాజు' హోదానుండి తర్వాత వివిధ కాలాల్లో వచ్చిన జమీందారు, దేశపాండ్య లాంటి బిరుదులు ఈ విభాగంలో ఇవ్వబడ్డాయి.

పండిత బోధనా బిరుదులు, అలాగే యజ్ఞ సంబంధ బిరుదులు రెండో విభాగంలో చేర్చబడ్డాయి.

కళావిభాగంలో నాట్యం, సంగీతసాహిత్యాలు, నాటకాలు, జానపద కళ అయిన దొమ్మరాటకు సంబంధించిన బిరుదులున్నాయి.

కులవృత్తి బిరుదులు తక్కువగానే ఉన్నాయి. పూజ్య వాత్సల్యబిరుదుల్లో తమిళపదాలు కూడా ఉండడం విశేషం. అలాగే వైష్ణవ, శైవ, జైన, హిందూమత సంబంధ బిరుదులు చోటు చేసుకొన్నాయి.

బిరుదు ప్రత్యయాలను కూడా వేటూరి వారు సేకరించడం ఆయన పరిశోధనా నైపుణ్యానికి గీటురాయి.

## 2. జాతివర్గము :

ఈ వర్గం కింద వివిధ కులాలకు సంబంధించిన పదాలు, పదబంధాలు, సామెతలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా పదబంధాల్లో చెప్పిన



ఆకారగుణ విశేషాలను ఆ జాతి మొత్తానికి సంబంధించినవిగా చెప్పడం పద్ధతిగాదు. లోకంలో ప్రచురితంగా ఉండేవి కాబట్టి వాటిని యథాతథంగా స్వీకరించడం మంచిది.

## 3. అవయవవర్గము :

మన శరీరంలోని దాదాపు అన్ని అవయవాలకు సంబంధించిన పదాలు, పదబంధాలు, సామెతలు ఈ వర్గంలో వేటూరివారు చేర్చారు. ఆ అవయవాల ప్రసక్తి ఇది. అంగిలి, ఒళ్ళు, కడుపు, కణత, కళ్ళు, కాళ్ళు, కుత్తుక, కేశాలు, మీసం, గడ్డం, గుండె, గొంతు, చంక, చెంపలు/ బుగ్గలు, చన్నులు, చీలమండ, చెవి, చేయి, జబ్బ, డొక్క తల, తొడ, నసాళం, నాలిక, నోరు, పళ్ళు, పిక్క పీక, పెదవి, పొట్ట, భుజం, మడమ, మణికట్టు అనేవి.

## 4. జంతువర్గము :

జంతు వర్గంలో చోటుచేసుకొన్న జంతువులు, పక్షులు ఇవి; ఉడుత, ఎద్దు, ఏనుగు, ఒంటె, కప్ప, కాకి, కుక్క కొంగ, కోకిల, కోడి, కోతి, గరుడపక్షి, గాడిద, గుఱ్ఱం, గొడ్డు, గొఱ్ఱె, గౌళి, చలిచీమ, చిలుక, చేప, జలగ, జోరీగ, డేగ, తీతువు పిట్ట, తుమ్మెద, దోమ, నక్క, నల్లులు, పంది, పాము, పిచ్చుక, పిట్ట, పిల్లి, పీత, పులి, మిడుత, మేక, లేడి, సింహం అనేవి.

మానవ స్వభావాన్ని జంతువుల స్వభావంతో పోలుస్తూ వెలసిన తెలుగు జాతీయాలు ఈ వర్గంలో ఉన్నాయి. మానవ స్వభావంలోని ఏయే కోణాలను ఏయే జంతువులు ప్రదర్శిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**1. అంచనా వేయలేక పోవడం :** అంచనావేయలేక పోవడాన్ని, ఏ పుట్టలో ఏ పామున్నదో' అనే సామెత తెలుపుతుంది.

**2. అంతరం :** అంతరాన్ని సూచించడానికి 'అజ గజాంతరం' అనే జాతీయం వాడుతాం. 'మేకా ఏనుగులాగా' అని. రెండూ నల్లగా ఉన్నా అన్ని అంశాలలోను మేక, ఏనుగులకు కొండంత భేదం ఉంది. అలాగే 'కాకీ కోకిల చందం' అనేది. రెండూ నల్లగా ఉన్నా 'కాకి కాకే కోకిల కోకిలే'.

**3. అందం :** అందాన్ని సూచించడానికి 'చిలుకల కొలికి' అనే పదబంధం, 'బొగ్గుల్లో రామచిలుక' అనే జాతీయం తెలుపుతున్నాయి. కురూపుల్లో అందగత్తెను సూచించేది ఈ జాతీయం.

**4. అజ్ఞానం :** అజ్ఞానం సూచించడానికి 'దాలి కుంటలో కుక్క'ను పేర్కొంటాం.

**5. అతి సంతానం :** అతి సంతానం సూచించడానికి 'కంచిమేక' అనే జాతీయం వాడతాం.

**6. అనుకారిత్వం :** అనుకారిత్వం అనే అంశాన్ని కొండగొఱ్ఱె, గొఱ్ఱెలమంద, మేకలమంద, మేకఅపు, చిలుక పలుకులు పలుకుతాడు అనే పదబంధాలు సూచిస్తాయి.

**7. అవసరం :** అవసరం అయినప్పుడు ఎలాంటి నీచమైన పని అయినా చేయక తప్పదు అనడానికి 'అవసరమయితే గాడిద కాళ్ళయినా పట్టుకోవలెను' అనే సామెత తెలుపుతుంది. శిశు కృష్ణుణ్ణి జైలునుంచి తీసుకెళ్ళేటప్పుడు గాడిద అరచిందని, భటులు లేస్తే పట్టుకుంటారని, వసుదేవుడు గాడిదకాళ్ళు పట్టుకొన్నాడని పురాణకథ.

**8. అశాశ్వతం :** 'అశాశ్వతం' అనే అంశాన్ని సూచించడానికి 'పీత బొక్క' అనే జాతీయం చెపుతాం. అది అలికిడి అవుతూనే ఇసుకలో దూరుతుంది, ఆ బొక్క పూడిపోతుంది.

**9. అసత్యం :** అసత్యం ఆడరాదు అనడానికి ఏర్పడిన జాతీయం, 'గాడిద కొడుకు

ఆడినమాటలు తప్పిన
గాడిద కొడుకంచు తిట్టగా విని మదిలో
వీడా కొడుకని ఏడ్చెను
గాడిదయును కుందవరపు కవి చౌడప్పా!

అనే పద్యాన్ని ఇక్కడ అనుసంధించుకోవచ్చు.

**10. అసాధ్యం :** అసాధ్యకార్యం అనడానికి 'గజ యీత' అనే పదబంధం వాడుకుంటుంటాం. 'గజ ఈత' అంటే గొప్ప ఈత అని అర్థం.

**11. అస్తవ్యస్తం :** అస్తవ్యస్తం అనే అంశాన్ని సూచించడానికి 'కోతిచేష్టలు' అనే జాతీయం ప్రయోగిస్తుంటాం.

**12. ఆట :** పెళ్ళివేడుకను సూచించడానికి 'దేగాట' అనే పదబంధం



అంటున్నాం. పెంపుడు దేగతో అడవి పక్షులను చేపట్టే వేటను 'దేగాట' అంటారు.

**13. ఆడంబరం :** 'నక్కను చూసిన ప్రతివాడూ వేటకాడే' అని ఒక సామెత ఉంది.

**14. ఈడూ జోడు లేకుండడం :** ఈ అంశాన్ని 'కాకి ముక్కుకి దొండపండు' 'కోతికి కొబ్బరికాయ' అనే సామెతలు సూచిస్తాయి.

**15. ఉదయం :** సూర్యోదయాన్ని తెలపడానికి ప్రయోగించే పదబంధం 'కోడికూత' అనేది.

**16. ఐశ్వర్యం :** ఐశ్వర్యాన్ని సూచించడానికి వాడే జాతీయం 'గజాంతైశ్వర్యం' అనేది. ఏనుగులను పోషించడం రాజులకే సాధ్యం. అలాగే ధనవంతులకు కూడా. అలాగే 'బంగారు పిచ్చిక' అనే పదబంధం ఈ అంశాన్ని తెలిపేది.

**17. ఒకరిని మించి మరొకరు :** అనే అంశం సూచించడానికి 'పులిమీద పుట్ర' అనే సామెత వాడుతాం. ఇలాంటిదే 'తాడిని తన్నేవాడుంటే వాడి తలతన్నే వాడుంటాడు' అనే సామెత.

**18. కన్నుల భేదాలు :** పెద్ద జంతువుకు చిన్న కన్ను అనే అర్థంలో 'ఏనుగు కన్ను', సూక్ష్మమైన చూపునకు 'దేగకన్ను', మిలమిలా మెరిసే కళ్ళకు 'చేపకన్ను', 'సొరకన్ను' అనేవి వాడుతాం.

**19. కురూపం :** అనే విషయం తెలపడానికి 'కాకిపిల్ల కాకికి ముద్దు' 'గాడిద పిల్ల కోమలికం', గాడిద వాలకం అనే నానుళ్లు ప్రయోగిస్తుంటారు.

**20. కాళ్ళు :** పొడుగాటి సన్నని కాళ్ళను సూచించడానికి 'కొంగకాళ్ళు', ముడికాళ్ళను తెలపడానికి 'గాడిదకాళ్ళు' అనే పదబంధాలు వాడుతుంటారు గాడిదలకు మోకాళ్ళు ఒకదానికి మరొకటి తగులుకుంటూ ఉంటాయి.

**21. క్రమరహితం :** అనే అంశం తెలపడానికి 'కప్పగంతులు', 'కోతిగంతులు' అనే పదబంధాలు వాడుతుంటాం.

**22. గజిబిజితనం :** గజిబిజితనాన్ని సూచించడానికి 'పిచ్చిక గూడు', పిట్టగూడు అనే పదబంధాలు వాడుకలో ఉన్నాయి.

**23. గాంభీర్యం :** అనే అంశాన్ని 'సింహముఖం' అనే పదబంధం సూచిస్తుంది. లోపల భయంగా ఉన్నా పైకి బెట్టుగా ఉండడాన్ని 'మేకపోతు గాంభీర్యం' అనే జాతీయం వాడుతుంటాం.

**24. గుణగ్రహణ పారీణత్వం లేకుండడం :** ఈ అంశాన్ని 'ఎద్దుకేం తెలుసురా అటుకుల రుచి", 'గాడిదకేం తెలుసురా గంధంపొడి వాసన', 'పందికేం తెలుసురా పన్నీటి వాసన', అనే సామెతలు 'పందిపెంట', 'పంది బురద' అనే పదబంధాలు సూచిస్తుంటాయి.

**25. గొంతు :** వివిధ రకాల గొంతుల్ని సూచించేవి, కర్కశస్వరం సూచించేవి కప్పఎలుగు, కప్పలబెకబెక, కాకిగోల, కోతులకిచకిచ, కోడికెక్కరింపు, జోరీగ, గార్ధభస్వరం అనేవి. వీనులకు ఇంపుగా ఉండే స్వరాలు కోకిలస్వరం, తుమ్మెద మోత' అనేది గంభీరమైన స్వరానికి 'సింహగర్జనం' అనేది.

**26. చలనం లేని తనం :** అనే అంశాన్ని 'మన్నుదిన్న పాము' అనే జాతీయం చక్కగా తెలుపుతున్నది.

**27. చిన్న :** అనే అంశం సూచించడానికి 'పిట్ట' అనే పదం వాడతాం. ఉదా॥ పిట్టకథలు, పిట్టకడుపు

**28. చీదర :** అనే అంశాన్ని 'చింబోతు చీదర' అనే నానుడి సూచిస్తుంది.

**28. చెడ్డకాలం :** చెడ్డకాలం వచ్చినపుడు మనకు భయపడేవారే మనల్ని వెక్కిరిస్తారు అని 'పిల్లి గుడ్డిదైతే ఎలుక ఏదో చూపిందట' అనే సామెత తెలుపుతుంది.

**30. జిత్తులమారితనం :** జిత్తులకు ప్రసిద్ధి నక్క, నక్కజిత్తులు, నక్కటక్కులు– అని పదబంధాలు.

**31. జగడాల మారి :** జగడాల మారుల్ని సూచించడానికి 'కాట్లకుక్క' అనే పదబంధం వాడుతుంటాం. అలాగే నిత్యం పోట్లాడుకుంటుంటే 'చిఱుత కుక్కలలాగు' అంటుంటాం. అలాగే 'గజకచ్ఛపాలలాగ' అనేది.ఏనుగు తాబేలు నిరంతరం పోరాడి చివరికి గరుడునికి ఆహారం అయ్యాయి అని భారత కథ.

**32. తిండిపోతుతనం** : ఈ అంశాన్ని 'గజకబళం' అనేది, 'కోతికడుపు' అనేది సూచిస్తాయి. కోతి ఎంతతిన్నా కడుపున్నట్లే ఉండదు.



**33. నడక :** వివిధ రకాల నడకల్ని తెలిపే పదబంధాలు ఇవి : అందంగా నడిచే నడకను 'గజగమనం' వికృతంగా ఉండే నడకను – ఒంటె నడక, కొంగనడక, గాడిదనడక, పందినడక– సూచిస్తాయి. నడక మొదలు పెట్టానే పరుగుగా ప్రారంభించడాన్ని 'లేడిపరుగు' సూచిస్తుంది.

**34. నడుము:** సన్నని నడుము అందానికి చిహ్నం. "సింహమధ్యం' దీనికి సరైన నానుడి.

**35. నానాటికి తీసికట్టు :** అనే అంశాన్ని 'కుక్క మూతి పింద' సూచిస్తుంది.

**36. నాశనం :** నాశనాన్ని సూచించేది 'మిడతలదండు'. పైరంటూ ఏమీ మిగలదు.

**37. నిద్ర :** నిద్ర సరిగా లేకుండడాన్ని 'కోడినిద్ర', కోడికునుకు, గజనిమీలితం – అంటుంటారు.

**38. నిలకడలేనితనం :** ఈ అంశాన్ని 'కప్పలతక్కెడ' చక్కగా తెలుపుతుంది.

**39. పగ :** పగను సూచించడానికి 'కాకిపగ' అనే పదబంధం వాడుతుంటారు.

**40. పీకులాట** : ఈ అంశం సూచించడానికి 'కుక్క పీకులాట' అనే జాతీయం ప్రయోగిస్తారు.

**41. పట్టు :** పట్టుకుంటే వదలనితనాన్ని 'జలగపట్టు', 'గాడిద కూసిన వదలదు' అను నానుళ్ళు సూచిస్తాయి.

**42. పొంచుండడం :** ' పిల్లి పొంచుండడం' అనే జాతీయం ఈ అంశాన్ని సూచిస్తుంది.

**43. పోటు** : పోటులేని దాన్ని 'కప్పపోటు' అనీ, పోట్లకు ప్రసిద్ధి ఉన్నదాన్ని 'పోట్లగొడ్డు' అని సూచిస్తారు.

**44. పోరు** : రెండు పోరాడి, మూడవది బాగుపడితే 'పిట్టపోరు' అంటారు. 'పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చింది' అని సామెత.

**45. ప్రమాదకార్యం :** ప్రమాదమైన కార్యానికి సింహం మెడగంట' అని పలుకుబడి.

**46. బరువు :** బరువుమోతకు 'ఒంటె బరువు', 'గాడిద బరువు' అనే పలుకుబళ్ళు వాడతారు.

**47. బలుపు :** 'పందికి మల్లే బలిసి ఉన్నాడు' అని పలుకుబడి. అలాగే పందికొవ్వు అనేది కూడా.

**48. బాధ :** ఎండలో నల్లులు మాడినట్లు, కంపను బడ్డ కాకిలాగా, తోకతెగిన నక్కలా అరిచాడు, అనేవి విపరీతమైన బాధను తెలిపే పలుకుబళ్ళు.

**49. బూకరింపు :** 'గడ్డం వపనముచ్యతే' అనేది బూకరింపును సూచించే జాతీయం. తొంబైతొమ్మిది సింహాల్ని తిన్నాను – ఇక నీదే వందవవంతు. నిన్ను తింటూనే గడ్డం తీసేస్తాను అని ఒక మేకపోతు సింహాన్ని బెదిరిస్తుంది. ఇది కథ.

**50. బ్రహ్మచర్యం :** 'ఘోటకబ్రహ్మచర్యం'– విధిలేకుండా పాటించే బ్రహ్మచర్యాన్ని తెలిపే నానుడి.

**51. భక్తి :** 'ఉడుతా భక్తి' శక్తి కొద్దీ చూపించే భక్తిని సూచించే జాతీయం. శ్రీరాముడు వారధి కట్టేటపుడు ఒక ఉడుత ఇసుకలో పొర్లి దాన్ని వారధి మీద విదిలించేదట. దాని భక్తికి మెచ్చి రాముడు వీపు నిమిరితే ఆ వేలిముద్రలే ఉడుతమూపున మూడు చారలయ్యాయి అని పురాణకథ.

**52. భయంకరత్వం :** భయంకరత్వాన్ని సూచించేది 'సింహస్వప్నం' – 'సింహం కలలో కనబడినా ఏనుగు చచ్చిపోతుంది' అని లోకోక్తి.

**53. ముక్కు :** ముక్కు ఆకారాన్ని సూచించడానికి కొంగముక్కు, గరుడముక్కు, చిలుకముక్కు అనే పదబంధాలున్నాయి

**54. మెడ :** పొడవైన సన్నని మెడను సూచించేది 'కొంగమెడ'.

**55. మెల్ల కన్ను :** మెల్లకన్నును సూచించే జాతీయం 'కాకిచూపు' అనేది

**56. వంకర బుద్ధి :** వంకరబుద్ధిని సూచించడానికి కుక్క బుద్ధి, అని కుక్క తోక అని వాడుతుంటారు. 'కుక్కతోక' పనికిరాని వస్తువు సాధనంగా వాడడం అనే అర్థంలో కూడా ప్రయోగిస్తుంటారు.



**57. వయస్సు :** యుక్త వయస్సును తెలపడానికి 'పుంజు కూతపట్టింది' 'పిట్ట కూతపట్టింది' అనే నానుళ్ళు వాడుకలో ఉన్నాయి.

**58. విచ్చలవిడి శృంగారం :** ఈ అంశానికి 'చిత్తకుక్కలు' సరైన ఉదాహరణం.

**59. వినయం :** దొంగ వినయాన్ని తెలిపే పలుకుబడి 'నక్కవినయం' అనేది.

**60. విశ్వాసం :** స్వచ్ఛమైన విశ్వాసాన్ని తెలిపేది 'కుక్కవిశ్వాసం' అనే పలుకుబడి.

**61. వీర్యాభివృద్ధి ఔషధాలు :** వాజీకరణం, ఊరపిచ్చుక లేహ్యం అనేవి.

**62. శకునాలు :** శుభశకునాలను సూచించేవి. 'నక్కను త్రొక్కి వచ్చాడు', 'నక్కెదురు' అనేవి. అశుభ శకునాలను సూచించేవి, గౌళిపలుకు, తీతువుపిట్ట రాయబారం, పిల్లిపిండాలు కోరుతుంది, అనే పలుకుబళ్ళు. గౌళి అంటే బల్లి.

**63. సంకటం :** సంకటాన్ని సూచించేది 'గాడిద తన్నులు' అనే నానుడి.

**64. సజ్జనుడుగా కనబడే దుర్జనుడు :** ఈ అంశాన్ని 'మేకవన్నె పులి' చక్కగా వ్యక్తీకరిస్తుంది.

**65. సవారీ :** ఎవరైనా మన మీద ధాష్టీకం చెలాయిస్తే 'గుఱ్ఱపుసవారి నా మీద' అంటుంటాం.

**66. సుసాధ్యం :** ఈ అంశానికి 'ఏనుగుబాట' అనేది చక్కని అభివ్యక్తి.

**67. స్నానం :** చేసుకొన్నదంతా చెరిపేసుకోవడాన్ని 'గజస్నానం' అనే పలుకుబడి ద్వారా తెలుపుతుంటాం. ఏనుగు స్నానం చేస్తుంది కానీ వెంటనే మట్టి చల్లుకుంటుంది.

## 5. నిందావర్గము:

అన్ని వర్గాలు ఒక ఎత్తయితే 'నిందావర్గము' ఒకటే ఒక ఎత్తు. ఇందులో చాలా ఎక్కువ ఆరోపాలు ఉండడమే ఆ విశేషం.

నిందా వర్గంలోని ఆరోపాలను 1. నిందాపదాలు – పదబంధాలు, 2. జాతీయాలు, 3. నిందావాక్యాలు, 4. శాపనార్థాలు, 5. నిందాసామెతలు అని ఐదు విభాగాలుగా చేసి ఆయా విభాగాల కింద ఆరోపాలు ఇవ్వడం జరిగింది.

**1. నిందాపదాలు – పదబంధాలు :** అనే విభాగం కింద అన్న, అమ్మ, కాదు/గాడు, కాయ, కాలము, కొడుకు, కోరు, చండాలుడు, చీమ, చోరు, జెట్టి, దొంగ, పుట్ట, ముండ, మొండి, రాముడు, రాయడు, వెధవ అనేవి పదబంధం రెండవ అవయవంగా ఉండేవి. ఇతరాలు అనే శీర్షికల కింద సముచితమైన ఆరోపాలు ఇవ్వడం జరిగింది.

2. 'జాతీయాలు' అనే విభాగంలో అకారాదిగా ఆరోపాలను కూర్చడం జరిగింది.

3. 'నిందా వాక్యాలు' అనే విభాగంలో ప్రశ్నార్థకాలు, చదువు, తెలివి, శక్తి, లేదు, లేడు, లేవు, అనేవి శీర్షికలు.

4. 'శాపనార్థాలు' చాలా వరకు మధ్యమపురుషకు సంబంధించినవే ఉన్నాయి. దీని కిందే 'నుడికట్టు తిట్లు' కూడా చేర్చాను.

5. 'నిందా సామెతలు' చాలా వరకు ప్రస్తుతం సమాజంలో వాడుకలో ఉండేవే ఉన్నాయి.

నిందావర్గంలోని కొన్ని పదాలకు, పదబంధాలకు, సామెతలకు కాస్త వివరణను ఇచ్చే ప్రయత్నం చేస్తాను.

**అగస్త్యభ్రాత :** అగస్త్యుని సోదరుడు, రామాయణ వనవాససమయంలో రామలక్ష్మణులు ఆయన ఆశ్రమాన్ని చూశారని వాల్మీకి వర్ణించాడు. కానీ ఆయన పేరు చెప్పలేదు. అనామకమైన వ్యక్తి గురించి 'అగస్త్యభ్రాత' అంటుంటారు.

**అచ్చోసిన ఆంబోతు :** వ్యవసాయపనులు చేయనీకుండా స్వేచ్ఛగా సంచరించ డానికి వదిలివేసిన కోడె. విచ్చలవిడిగా తిరిగే వాణ్ణి 'అచ్చోసిన ఆంబోతు' అని అంటారు.

**అర్ధచంద్రప్రయోగం :** మెడబట్టి బయటికి గెంటడానికి ఈ పలుకుబడి ప్రయోగిస్తుంటారు.

**ఇంగువ కట్టిన గుడ్డ :** ఇంగువ మూట కట్టిన గుడ్డలో ఇంగువ తీసివేసినా ఆ



వాసన మిగిలే ఉంటుంది. ఎక్కువకాలం ఎక్కువ పేరు ప్రఖ్యాతులు నిలుపుకున్న వ్యక్తిని ఇలా ప్రస్తావిస్తుంటారు.

**ఓ అంటే నా రాదు :** తెలుగు అక్షరమాలను 'ఓం నమశ్శివాయ' అని మొదలు పెట్టేవాళ్ళు. అందుకే అక్షరమాలను 'ఓనమాలు' అంటుంటారు. మొదటి రెండక్షరాలుగూడ రాని నిరక్షరకుక్షిని 'ఓ అంటే నా రాదు' అని అంటుంటారు.

**కాలుగొర్రు :** కాలులో కుచ్చుకున్న కొర్రు. కొర్రు అంటే మేకు. విపరీతమైన బాధ కలిగించేది.

**కుడితిలో బల్లి :** బియ్యం మొదలైనవి కడిగిన నీళ్ళు, ప్లేట్లు కడిగిన నీళ్ళు, తవుడు, చిట్టు కలిపి ఒక తొట్టిలో పశువులకోసం పోసి ఉంచుతారు. దీన్ని 'కుడితి తొట్టి' అంటారు. 'సైనం చెప్పిన బల్లి కుడితితొట్టిలో పడిందట' అని రాయలసీమలో సామెత. అన్నీ తెలిసి గోతిలో పడేవాణ్ణి ఇలా అంటారు.

**కూపస్థమండూకం :** 'బావిలో కప్ప' అని వాచ్యార్థం. లోకజ్ఞానంలేని వాణ్ణి ఇలా సంబోధిస్తారు.

**కైంకర్యపరుడు :** శైవ, వైష్ణవగురువులు దేశసంచారం చేసేటప్పుడు వారికి, వారి పరివారానికి శిష్యులు సేవచేయడం. 'కైంకర్యం' అంటే సేవకభావం. ఆ సేవకోసం ఖర్చయ్యే సొమ్మును దేవుడి సొమ్మునుండి సంగ్రహించి గురుపూజ చేసేవారు. కాబట్టి కైంకర్యపరుడు అనే అర్థానికి సేవచేసేవాడు అనే అర్థంతో పాటు 'సొమ్ము కాజేసేవాడు' అనే అర్థం సమాజంలో ఏర్పడింది.

**కొంగజపంగాడు :** నీళ్ళలో కొంగ నిలుచుని కండ్లు మూసుకుని ఉన్నట్లు ఉంటుంది. చేపలాంటిది దొరికితే లటుక్కున మింగేస్తుంది. లోపల చెడు ఉద్దేశం పెట్టుకొని బయటికి మంచిగా ప్రవర్తించే వ్యక్తిని 'కొంగజపంగాడు' అంటుంటారు.

**కొరకరాని కొయ్య :** మొండివాడు.

**గంపశ్రాద్ధం :** చనిపోయినవారికి ఆయా కాలాల్లో చేసే పుణ్యకార్యం 'శ్రాద్ధం'. గంపలకొద్ది పిండాలు పెట్టడం, దాన ధర్మాలు, భోజనభాజనాలకు

విపరీతమైన ఖర్చులు, శ్రమ ఉంటాయి. 'తలకు మించిన భారం' అనే అర్థంలో వాడుతుంటారు.

**గచ్చ పొద :** గచ్చపొద గాలికి గలగల్లాడుతుంటుంది. నిర్విరామంగా తెగవాగే స్త్రీలను 'గచ్చపొద' అని వాడడం కద్దు', 'గయ్యాళి – గచ్చపొద' లాంటి పదబంధాల్లో ప్రమాదకరం కాకపోయినా – తిట్లయినా దీవెనలయినా ఎడతెగకుండా మాట్లాడే వాళ్ళను ఇలా సంబోధిస్తారు.

**గాడిదగుడ్డు :** గాడిద పిల్లల్ని కంటుందే గాని గుడ్డు పెట్టదు. ఏమీ లేనిదానికి 'ఏముంది? గాడిద గుడ్డు' అంటారు.

**గోడమీది పిల్లి :** గాలి వాటు మనిషి, స్థిరమైన సిద్ధాంతంలేని వాణ్ణి ఇలా అంటుంటారు.

**గోముఖ వ్యాఘ్రం :** ఆవు మొగం ఉండే పులి. పైకి మెత్తగా కనిపిస్తూ ప్రాణం తీసే పాపాత్ములను గోముఖ వ్యాఘ్రం అని సంస్కృత పదంతో గానీ, 'మేకవన్నె పులి' అని తెలుగు మాటలతో కానీ వ్యవహరిస్తుంటారు.

**గ్రంథసాంగుడు :** అన్ని అవలక్షణాల్లో ఆరితేరిన వాణ్ణి ఇలా పిలుస్తారు.

**జిగురుగండె :** పక్షులు పట్టడానికి జిగురుపూసి ఉంచిన కర్ర. పట్టుకుంటే ఓ పట్టాన వదలని వాళ్ళని ఇలా సంబోధిస్తారు.

**తస్సగొయ్య/ తస్సచెక్క/ తస్సదియ్య :** 'తస్స' అంటే చెడిపోయిన కండ, దుర్మాంసం. అది తీసివేసి ఆరోగ్యవంతుణ్ణి చేయడం అని అర్థం. కానీ ఇప్పుడు 'నీ తస్సదియ్య' అని ఊతపదంగానే వాడుతున్నాం.

**తాడుతెగ** : తాడు తెగడం అంటే స్త్రీకి 'తాళి తాడు' తెగడం. అంటే విధవకావడం. మగవానికి 'మొలతాడు తెగడం' అంటే భార్య చనిపోవడం. భార్య చనిపోతే భార్య పెద్దకర్మనాడు భర్త మొలతాడు తెంచేస్తారు. ఇప్పుడు ఊతపదంగా వాడుతున్నారు.

**తికోదేవానసిరా :** ఇది ఒక నిందా నుడికట్టు : తిప్పి చదివితే 'రాసినవాడే కోతి' అవుతుంది. అలాగే 'దడిగాడువానసిరా' 'రాసినవాడు గాడిద' అవుతుంది. పిల్లల్ని ఆటపట్టించడానికి ఇవి రాయమని, తిప్పి చదివించడం ఓ సరదా!



**తెరువు పెసరు :** దారి అనుకొని ఉన్న చేనులో పెసరపంట. దారిన వెళ్ళేవాళ్లు పెసరకాయలను కోసుకొని తింటుంటారు. ఇది వేశ్యను సూచించేది.

**తేనెపూసిన కత్తి :** తీయగా ఉంటుందని చేతితో తీసుకోబోతే తెగుతుంది. పైకి మంచిగా ఉండి, చెడ్డచేసే దుర్మార్గులను ఇలా సంబోధించడం ఆనవాయితి.

**దరిద్ర దామోదరుడు** : దరిద్రులు మరో వృత్తీ, వ్యాపకం లేనందువల్ల ఎక్కువ కాలం నారాయణ స్మరణ చేస్తుంటారు కాబట్టి దరిద్రులకు దరిద్ర నారాయణులు, దరిద్ర దామోదరులు అని పేరు వచ్చిందని కొందరి వివరణ. దరిద్రులయినా వారు భగవంతుని అంశంలోని వాళ్ళే నని, వారికి ఇంత తిండి పెడితే స్వామిని సేవించినంత పుణ్యం కలుగుతుందని విశ్వసించాలని చెప్పవచ్చు.

**దుంపతెగ :** ' నీ మూలం తెగిపోను' అని తిట్టు. ఊతపదంగా కూడా వాడుతున్నారు.

**దేవాంతకుడు :** అసాధ్యుడు, వ్యవహారదక్షుడు అనే అర్థంలో వ్యవహారం.

**నంగనాచి :** ఏ పని అయినా చేసి ఏమీ తెలియనట్లుండే స్త్రీ చతురురాలు, గడసరి. 'నంగే నాచ్' అంటే దిగంబరంగా నాట్యమాడే " అని హిందీలో అర్థం. తమిళంలో 'నంగై' అంటే 'కోడలు', వదినె, నెఱజాణ 'అనే అర్థాలున్నాయి. 'నాచి' అంటే నాట్యగత్తె. 'నంగనాచి' అనే సమాసానికి 'తుంగబుర్ర' చేరి 'నంగనాచి తుంగబుర్ర' అనే సామెత వచ్చింది.

అమాయకంగా కనిపించే, అమాయకత్వం నటించే నెఱజాణ అని భావార్థం.

**నివురుగప్పిన నిప్పులు :** లోపల దాగిఉన్న శక్తిని తెలియనీకుండా గుంభనంగా ఉండే వ్యక్తిని ఇలా పిలుస్తారు. 'బూడిద కప్పిన నిప్పు' అని వాచ్యార్థం.

**నువ్వులూ నూనె ఒకటే – తెలుకులవాడే తేడా** : ఇద్దరు సన్నిహితుల మధ్య భేదాభిప్రాయం వచ్చినప్పుడు మూడవ వ్యక్తి వారిని కలుపుతాడు. వాళ్ళిద్దరూ ఒకటై అతణ్ణి దూరం పెడ్తారు. ఈ సందర్భంలో వాడే సామెత ఇది. 'నువ్వులూ నూనే ఒకటే – గాండ్లవాడే వేరు' అని రాయలసీమలో వాడుక.

**పక్కలో బల్లెం** : సమీపంలో ఉన్న పగవాడు. నిరంతర భయహేతువు.

**పరమానందయ్య శిష్యులు** : ఎంత చదివినా ఇంగితజ్ఞానం సంపాదించకుండా తెలివితక్కువ పనులు చేసే వాళ్ళని 'పరమానందయ్య శిష్యులు' అని అంటుంటారు.

**పల్లెటూరి గబ్బిలం** : పల్లెటూరి వాళ్ళకు లోకజ్ఞానం తెలియదు అనే అభిప్రాయంతో ఏర్పడిన పలుకుబడి ఇది.

**పాము చెవులు** : ఎంత మెల్లగా మాట్లాడినా వినబడే చెవులు. 'ఆమెవి పాము చెవులు' అని ఇలా అంటుంటారు.

**పుల్లింగాలు పెట్టడం** : పితూరీలు చెప్పడం.

**పైన పటారం – లోన లొటారం** : పటారం అంటే వేషం. లొటారం అంటే 'రంధ్రం' అని అర్థం. బయటి డాబే గాని అసల్లో అంతా లోపమే అనడానికి ఈ మాటలు వాడతారు.

**పొంగిందంతా పొయిపాలు** : గర్వంగా ఉంటే నాశనం అవుతారు అని చెప్పే నానుడి.

**బంతిలో వలపక్షం** : 'బంతి' అంటే వరస. వలపక్షం అంటే పక్షపాతం , 'వల' అంటే 'కుడి' అని అర్థం ఉంది. బంతిలో వడ్డించేటపుడు అందరికీ సమానంగా వడ్డించాలి. అది మర్యాద. పక్షపాతం చూపడం అమర్యాద. ఏదైనా పని కలిసికట్టుగా చేసేటపుడు కొందరిమీద అభిమానం చూపరాదు అని జాతీయం చెప్తుంది.

**బెల్లం కొట్టిన రాయి** : బెల్లం కొట్టినరాయి జిగటవల్ల దొర్లదు. దొర్లినా చప్పుడు చేయదు. ఏమన్నా, ఏం పనిచేసినా పట్టించుకోని, మారు పలకని, ఎదురు తిరగని వాళ్ళను బెల్లం కొట్టిన రాయిలా పడి ఉన్నారు అంటారు.

**మాటలకు బ్రహ్మకాయ** : బ్రహ్మదేవుని నోరెప్పుడూ వేదాలు వల్లిస్తూ మూతపడకుండా ఉంటుందట. ఎడతెరపిలేకుండా మాట్లాడే వ్యక్తిని తెలుగులో 'వాగుడు కాయ' అంటారు. ఈ తెలుగు 'కాయ'ను బ్రహ్మకు తగిలించి తెగవాగే వ్యక్తిని 'బ్రహ్మకాయ' అని ఆక్షేపిస్తారు.



**ముందుంది ముసళ్ళపండగ** : 'ముసురు' అంటే ఎడతెగని వర్షాలు. ఆ సందర్భాల్లో పశువులు, మనుషులు వివిధ విధాలుగా బాధపడవలసి వస్తుంది. చిన్నవాన వచ్చినపుడు 'ఫర్వాలేదులే' అనుకొంటుంటే – అప్పుడే ఏమయింది? 'ముందుంది ముసళ్ళ పండగ' అని బెదిరిస్తుంటారు.

**మేకపోతు గాంభీర్యం** : మేకపోతు మెడచన్నులతో, కొమ్ములతో గంభీరంగా కనిపిస్తుంది. అట్టహాసంగా తలవంచి కుమ్మబోతుంది. కానీ, దానికి ఆ ధైర్యం, బలం, సామర్థ్యం లేనేలేవు. లేని ఘనత ఉన్నట్లు కనిపిస్తే అది 'మేకపోతు గాంభీర్యం'.

**రామబాణం** : రాముని బాణం లక్ష్యాన్ని తప్పక ఛేదిస్తుంది. అది ఒక దెబ్బతో ఏడు తాటిచెట్లను పడగొట్టి పాతాళందాకా కిందికి పోయి తిరిగివచ్చి ఆయన అమ్ముల పొదిలో చేరిందట! 'తిరుగులేనిది' అనే అర్థంలో ప్రయోగం.

**రుద్రాక్ష పిల్లి** : ఒక ముసలి పిల్లి రుద్రాక్షమాల వేసుకొని తాను హింస మానేశానని చెపుతూ ఉంటుంది. అందుబాటులోకి వచ్చిన వాటిని చంపి తింటుంటుంది. 'మోసగాడు' అనే అర్థంలో ఈ ప్రయోగం వచ్చింది. ఈ కథ చిన్నయ సూరి' 'నీతి చంద్రిక' లో ఉంది.

(జాతీయాలకు వివరణ కీ.శే. ఆచార్య బూదరాజు రాధాకృష్ణ తెలుగు జాతీయాలు' నుండి స్వీకరించడం జరిగింది. వారికి కృతజ్ఞతలు)

వేటూరివారు సేకరించి ఈ వ్యాసంలో సూచించిన వివిధమైన ఊర్లు, స్థలాలు వేర్వేరు అంశాలకు ప్రసిద్ధి వహించాయి.

## 6.ప్రశస్తి వర్గం:

**1. మతపరమైన ప్రశస్తి ఉండే ప్రదేశాలు ఇవి:**

పంచారామాలు : ద్రాక్షారామం, అమరారామం (అమరావతి), కొమరారామం, భీమారామం, క్షీరారామం అనేవి.

దేవతలు : అద్దంకి నాచారు, కంచికామాక్షమ్మ, కావలి కనుగోళమ్మ, కొల్లాపురం మహాలక్ష్మమ్మ, ధనకొండ అంకమ్మ,

బెజవాడ కనకదుర్గ, మదారు సాహెబు మస్తానమ్మ, మరిడీ మహాలక్ష్మమ్మ ప్రసిద్ధులు. అలాగే తాళ్ళపాక జినదేవుడు, లేపాక్షిబసవన్న కూడా ప్రసిద్ధులే.

తీర్థాలు: కోటిపల్లి తీర్థం, తిరుచానూరు పంచమి తీర్థం ప్రసిద్ధాలు.

స్నానం– పానం: గంగాస్నానం, తుంగాపానం ప్రసిద్ధి. తుంగభద్ర నీరు తాగడానికి రుచి, పవిత్రం అంటారు.

గుంటలు, బావులు: గుంటూరి శివుడి బావి, పెద్దాపురం ఫకీరు నుయ్యి ప్రసిద్ధాలు. కొలనుపాక గుంటలకు ప్రఖ్యాతి వహించింది.

పండుగలు: శ్రీరంగం ముక్కోటి, శ్రీశైలం శివరాత్రి ప్రసిద్ధ పండుగ దినాలు, అలాగే పెనుగొండ ఉరుసు కూడా. ఇది అటు మహమ్మదీయులకు, ఇటు హిందువులకు కూడా పవిత్రమైనది కావడం విశేషం.

రథాలు – సిళ్ళు: మాచెర్లరథం, ధూళిపూడిసిళ్ళు ప్రశస్తిగన్నవి.

గాలిగోపురం – గొడుగులు: మంగళగిరి గాలిగోపురం, తిరుపతి గొడుగులు ప్రఖ్యాతులు.

జంగాలు– బైరాగులు : గునుపూడి జంగాలకు, పెంటపాడు బైరాగులకు ప్రసద్ధి వహించాయి.

వేదాంతం–వైష్ణవం : కలువాయి వేదాంతానికి, గండవరం వైష్ణవానికి ప్రఖ్యాతి.

2. బ్రాహ్మణప్రశస్తి : కరవది బ్రాహ్మలు, శాయవరం బ్రాహ్మలు ప్రసిద్ధులు. కాకవాక పొన్నపల్లి, మల్లంద్రం శ్రౌతానికి (నిత్యాగ్నిహోత్రపాలనం) ప్రసిద్ధ స్థలాలు. కోనసీమ సాహిత్యానికి, కృష్ణాతీరం స్వాధ్యాయానికి (వేదాధ్యయనం) ప్రఖ్యాతి. మంథెన ఘనపాఠానికి, కూచిపూడి భాగవతానికి ప్రసిద్ధం.



3. పశువులకు ప్రసిద్ధి : ఒంగోలు, దూపాడు గిత్తలకు, పుంగనూరు పశువులకు, కారంచేడు దున్నలకు, కంచిమేకలకు ప్రసిద్ధి. కంచిమేకలు ఎక్కువ పిల్లలను ఈనడానికి ప్రసిద్ధి వహించాయి.

4. నేతవస్త్రాలు : బందరు కలంకారీకి; పొందూరు ఖద్దరుకు; ఉప్పాడ బట్టలకు; కంచి, చీరాల,ధర్మవరం చీరలకు; బరంపురం పట్టుకు; నారాయణవనం నేతకు; కళ్యాణదుర్గం, కోలారు, బళ్ళారి కంబళ్ళకు; ఏలూరు తివాచీలకు; కందుకూరు దుప్పట్లకు ప్రసిద్ధి పొందాయి.

5. ఆహారవస్తువులు – పంటలు:

అంబాజిపేట, అద్దేపల్లి, ఆముదానికి; తుని నూనెకు; తాడిపర్తి నెయ్యికి ప్రసిద్ధి.

చిత్తూరు కందకు, రేగ తోటకూరకాడలకు; కోనసీమ కొబ్బరికి; గూంటూరు గోంగూరకు; చిత్తూరు, పెండ్యాల చింతపండుకు; చంద్రగిరి చెరుకుకు; చీమకుర్తి చేమకు; కామవరం జీడికి; పల్నాడు జొన్నలకు; పెనుగొండ దానిమ్మకు;

గుంటూరు దోసకు; పెనుగొండ ద్రాక్షకు; కోడూరు, వడ్లపూడి నారింజ పండ్లకు; దుమ్ముగూడెం పెసలకు నెల్లూరు బియ్యానికి; లంక పొగాకుకు; పెద్దాపురం బచ్చలికి; పెద్దాపురం. హిందూపురం బెల్లానికి; బందరు లడ్డూలకు; బందరు, బాపట్ల వంకాయ లకు; ఆత్రేయపురం వంగవరుగుకు; కొండేపురం వేరుసెనగకు ప్రసిద్ధాలు. అలాగే తెలుగుజాతి గోంగూరకు, అరవజాతి సాంబారుకు పేరుగాం చాయి.

6. నీటివనరులు : గుంటూరు నీళ్ళు మంచినీళ్ళుగా ప్రసిద్ధికాగా పాలకొండ నీళ్ళు మంచివి కావని పలుకుబళ్ళు తెలుపుతున్నాయి. 'పాలకొండోదకం పీత్వా మర్నాడే మరణం ధ్రువం' అని ఒక పరిహాస సామెత.

గుంటలు, బావులు : వినుకొండ నిమ్మలబావి, నెల్లూరి వేమాల బావి స్థానికంగా ప్రసిద్ధాలు.

కాల్వలు, చెరువులు, సరసులు :

కావేరికాల్వలు; కొంపల్లి, కంభం, పెనుకొండ బాపయ్య చెఱువులు ప్రసిద్ధాలు; బిక్కవోలి తూము, రాయలచెరువు తూము పెద్దవిగా పేరుగాంచాయి.

7. ఇతర విషయాలకు ప్రసిద్ధి గాంచిన స్థలాలు ఇవి:

కాళహస్తి, బరంపురం కంచుకు; కడప కూజాలకు, ఖూనీలకు; తిరుపతి క్షౌరానికి; కొలనుపాక గంటలకు; గాజులమండెం గాజులకు; రేపల్లె గొడుగులకు, ఉద్దండపురం చేతికఱ్ఱలకు; కొండవీడు చేంతాళ్ళకు ప్రసిద్ధి. కొండవీడులు బావులు పాతాళాలు కాబట్టి కొండవీటి చేంతాళ్ళు పొడవుగా ఉంటాయి.

బందరు తోటలకు, మార్కాపురం పలకలకు, మైలవరం పాత్రలకు, బందరు బడాయికి, కొండపల్లి, తిరుపతి బొమ్మలకు; ఏలూరు మేళానికి; సానిమేళానికి, నగరి మేళానికి ప్రసిద్ధాలు. ఇక్కడ 'నగరి' అంటే ఊరు కాకపోవచ్చు. 'నగరి' అటే నగరం గుడిమేళం సులభంగా ఉంటుందని, నగరి మేళం నడ్డివిరుగుతుందని సామెత. వెంకటగిరి వేశ్యలకు ప్రసిద్ధి. పట్నం మోసం జగమెరిగిన



సత్యం. ఇక్కడ పట్నం అంటే నగరమే. ప్రత్యేకమైన ఊరుకాదు.

దిగువపాళెం రచ్చబండకు, సైదాపురం రాచ్చిప్పలకు, కడప, రెంటచింతల రాళ్ళకు ప్రసిద్ధి. ఈ రాళ్ళు ఇండ్లలో ఫ్లోరింగుకు వేసుకొనేవి.

నెల్లూరు రెడ్లకు ప్రసిద్ధి. గుంటూరు లడాయికి, వజ్రకరూరు వజ్రాలకు, విజయనగరం వీణలకు ప్రసిద్ధి. 'విజయనగరం' ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ఓ ప్రసిద్ధనగరం. జిల్లాకేంద్రం హంపీ విజయనగరం కాదు.

కోటిపల్లి సంతలకు, తంజావూరు సత్రాలకు, తిరుపతి సానలకు, తంజావూరు నాయకసానులకు నెల్లూరు నెఱజాణలకు; జయపురం, మన్యం జ్వరానికి; పల్నాడు పదాలకు ప్రఖ్యాతి వహించాయి. అలాగే బెజవాడ ఎండలకు ప్రసిద్ధగన్న నగరం.

8. ఇలా ఒక వస్తువుకు ఒక ఊరు, ఒక ప్రదేశం కాకుండా – ఒకే ఊరులేదా ఒకే ప్రదేశం చాలా విషయాలకు ప్రసిద్ధి అవచ్చు. అవేవో చూద్దాం:

కడప : కూజాలకు, ఖూనీలకు, రాళ్ళకు ప్రసిద్ధి

కోటిపల్లి : తీర్థానికి, నారింజలకు ప్రఖ్యాతి.

కోనసీమ : కొబ్బరికి, సాహిత్యానికి ప్రసిద్ధి.

గూంటూరు : శివుడి బావికి, గోంగూరకు, దోసకు ప్రఖ్యాతి

చిత్తూరు : కందకు, చింతపండుకు ప్రశస్తి.

తిరుపతి : క్షౌరానికి, గొడుగులకు, బొమ్మలకు, సానలకు

ప్రసిద్ధి. గొడుగులు దేవుని గొడుగులు. సానలు క్షౌరం చేసే కత్తి సానలు.

నెల్లూరు : నెఅజాణలకు, రెడ్లకు ప్రసిద్ధి.

పల్నాడు : జొన్నలకు, పదాలకు ప్రశస్తి.

పెద్దాపురం : ఫకీరు నుయ్యికి, బచ్చలికి, బెల్లానికి ప్రఖ్యాతి.

పెనుగొండ : ఉరుసుకు, దానిమ్మకు, ద్రాక్షకు, బాపయ్య చెరువుకు ప్రసిద్ధి.

బందరు : కలంకారీకి, చెప్పులకు, వంకాయలకు, బడాయికి, తోటాలకు, లడ్డూలకు ప్రశస్తి.

బరంపురం : కంచుకు, పట్టుకు ప్రసిద్ధి.

బెజవాడ : ఎండలకు, కనకదుర్గకు ప్రసిద్ధి.

గాలికబుర్లు వ్యాసరూపంగా మొదట ముద్రించబడినా తెలుగులోని విశిష్ట పదాల, పదబంధాల, జాతీయాల, సామెతల సంకలనం గ్రంథంగా చెప్పవచ్చు. అంతేగాకుండా ఈ పదాలు, పదబంధాలు, జాతీయాలు, సామెతలు, సమాజంలోని వివిధ అంశాలకు, అద్దంపట్టడం విశేషం. మనకుండే బిరుదులు, అవయవ సంబంధిపదాలు, జంతువుల ద్వారా మనిషి స్వభావంలోని వివిధ అంశాలు, వివిధ ప్రదేశాల ప్రశస్తి వివిధాలుగా ఉండే నిందలను గురించి వేటూరి వారు చేసిన కృషి అమోఘం.

*శ్రీమాన్ వేటూరివారుతమ 'గాలికబుర్లు' వ్యాసంలో వివిధ వర్గాలకింద ఇచ్చిన పదాలు, పదబంధాలు, సామెతలను పరిష్కర్తగా నేను ఒక పద్ధతిలో కూర్చాను. శాస్త్రిగారి వ్యాసాన్ని అనుబంధంలో యథాతథంగా ఇస్తున్నాం.

పరిష్కర్త

ఆచార్య పాపిరెడ్డి నరసింహారెడ్డి.



**సంప్రదింపు గ్రంథాలు:**


1. వేటూరివారి సాహితీ వరివస్య డా॥ పోచిరాజు శేషగిరిరావు
2. వేటూరివారి పీఠికలు (1,2 భాగాలు)
3. మణిమంజరి (వాఙ్మయయోగపరిశోధన విషయసంచిక)


✳ ✳ ✳

# గాలికబుర్లు - ఆంశిక విభజన

## 1. బిరుదువర్గం

| | |
|---|---|
| అధికార బిరుదులు | : అరసు, రాజు, మహారాజు, చక్రవర్తి, సార్వభౌముడు, ప్రభువు, స్వామి, సామంతుడు, మంత్రి, నాయకుడు, నాయడు, నీడు, నేడు, చౌదరి, భుక్త, భోజ, రాయడు, రాయనింగారు, రాయలు, రాయలవారు, గ్రామణి, కాపు, రడ్డి, రెడ్డి, సింగు, హంవీరుడు, సాహిణి, సాహు, గజపతి, జగపతి, పాత్రుడు, మహాపాత్రుడు, దొర, జమీందారు, జాగీరుదారు, ముఖాసాదారు, దేశపాండ్యా, రావు, సాహెబు, బహద్దరు, తలారి, పేరు, వేలండు, బంటు, బంట్రౌతు, రౌతు, రావుత్తుడు, రాహుత్తుడు. |
| పండిత, బోధనా బిరుదులు | : పంతులు, పండితుడు, గురువు, గురుకులు, ఉపాధ్యాయుడు, ఒజ్జ, ఓజ్, వజ్జలు, ఆచార్యుడు, ఆసారి, అవధాని, భట్టు, భట్టరు, భట్టారకుడు, భటరలు, భొట్లు, దత్తు, ఘటసాసి, శాస్త్రి, విద్వాంసుడు, శిరోమణి, వర్మ, శర్మ, జోస్యులు, అగ్రహారికుడు, ప్రెగ్గడ, భారతి, సరస్వతి, చయనులు, దీక్షితులు, సోమయాజి, యాజి, పాకయాజి (?) (ఇవి యజ్ఞానికి సంబంధించినవి) |
| కళాబిరుదులు | : నట్టువు, నట్టువొజ్జ, నట్టువోజ (నాట్యం),వాగ్గేయకారుడు (సాహిత్యం, సంగీతం), బయకారుడు, భాగవతారు (నాటకం), గడసాని (దొమ్మరవారు చేసే విన్యాసాలు) దుబాసి (భాష) |
| కుల, వృత్తి బిరుదులు | : వెజ్జు (వైద్యుడు), షాహుకారు, శ్రేష్ఠి, శెట్టి, గౌడ, గౌడు, లాలా, పిళ్ళ, బోయ, మొదలియారు |

పూజ్య, వాత్సల్య
బిరుదులు : అయ్య, అయ్యవారు, అయ్యరు, అయ్యవార్లంగారు, అన్న, అప్ప, అమ్మ, తాయి, సాని, దొరసాని, దేవి, దేవేరి, అక్క, అత్త, అమ్మాయి, అణ్ణి, అమ్మణ్ణి, చిట్టి, బాబు

మత బిరుదులు : భక్తుడు, బత్తుడు, దాసరి, ఆరాధ్యుడు, దేవర, లింగము, లెంక, జియ్య, జియ్యరు, సన్యాసి, బైరాగి, దిగంబరి, ముని, యతి, యోగి, జోగి

బిరుద ప్రత్యయాలు : ఆడు, కాడు, ఇ, ఉ, ఉలు, అండి, అండారి, జీ, ఆయ

## 2. జాతివర్గం

అయ్యంగారు : అయ్యవార్లంగారి నట్టిల్లు, వైష్ణవుల తెరచాటు

అరవ : అరవగోల, అరవపితలాటకం, అరవరహస్యం

పంచాణం : పంచాణం (ననమ్) వారు

కంచర : కంచరగాడిద

కంసాలి : కంసాలి పొయ్యిలు, కంసాలిమతము, కంసాలి యెల్లి

కమ్మ : కమ్మనీడ, కమ్మసంసారం

కుమ్మర : కుమ్మరావం

కోమటి : ఎట్టికోమటి, కొత్తకోమటిల్లు, కోమటక్కెమ్మ, కోమటి త్యాగం, కోమటిపిటికి, కోమటిసంగీతం, కోమటి సరసం, కోమటిసాక్ష్యం, వేపారిభోజనము, వేపారి వేషము

గొల్ల : వెట్టిగొల్ల

చాకలి : చాకలిమడతలు



జాంద్ర : సాలెజాంద్ర సభామధ్యే సాతానిః పండితాయతే

తంబళ : తంబళ జోస్యం

దాసరి : ముష్టత్యం దాసరేః పదం

దొమ్మరి : దొమ్మరాట, దొమ్మరిపడుచు

నంబి : నంబివైద్యం

బెస్త : బెస్తల్లో పెద్ద

బోగం : బోగం మెరుగు

బ్రాహ్మణ : బాపనఆశ, బాపనకోపం, బాపనపోటు, బాపన బొజ్జ, బాపనపాలేరుతనము, బ్రాహ్మణవ్యవసాయం, నీళ్ళబ్రాహ్మడు, పంచాంగపు బ్రాహ్మడు, పప్పుబ్రాహ్మడు, వంటబ్రాహ్మడు, నల్లబ్రాహ్మడు, బాపన అక్కెమ్మ, బాపనమ్మవారు

శాఖలు/గోత్రాలు : ప్రథమశాఖ ప్రాణఘాతకుడు, ఐతే ఆపస్తంభుడు కాసలేయం నవిశ్వసేత్

తెలగాణ్యులు : షడ్గుణ స్తెలగాణ్యకః, తెలగాణ్యపుతెగులు, తెలగాణ్యపుతెలివి, చౌటితెలగాణ్యం, దుంపతెలగాణ్యం.

ద్రావిడులు : ద్రావిడ ప్రాణాయామము.

నంబి : నంబి వైద్యం.

వెలనాడు : వెర్రి వెలనాట్లు, వేగినాటి అప్పు.

వైదికులు : వైదికులు వంటకు నియోగులు నీళ్ళకు, వైదికి కవిత్వం కలంపోటు, వైదీక చాదస్తం.

నియోగులు : నకారగుడి, నియ్యోగినీటు, నియ్యోగి నీలుగు, నియ్యోగి శ్రోత్రియం

కరణాలు : కరణపుబిడ్డ, ద్రావిడ ప్రాణాయామం, జందెపు పోగు,( బ్రహ్మచారీ శతమర్కటః, ఇష్టోవా శిష్టోవా యావజ్జీవం హోష్యామి, వేయిళ్ళ పూజారి.)?

భట్టు : భట్టుపొగడ్త

మంగలి : ఒడ్డెమంగలి, తిరుపతిమంగలి, పనిలేనిమంగలి (కథగా ఉంది)

మాదిగ : మాదిగమల్లి

మాల : మధ్యాహ్నమాలలు, మాలనూలు, మాలనేత

రాజులు : రాచపాడి, రాచమర్యాద

రెడ్డి : కాపబుద్ధి (రాయలసీమలో రెడ్లను 'కాపులు' అనే అంటారు) రెడ్డిమడ్డి, రెడ్డిరాజ్యం

వెలమ : వెలమబంతి, వెలమవేషం

శూద్ర : శూద్ర సమారాధన

సాతాని : సాతానినీతులు, సాతానివైష్ణవం, సాలెజాంద్ర సభా మధ్యే సాతానిః పండితాయతే.

## 3. అవయవవర్గం

అంగిలి: అంగటి ముల్లు

ఒళ్లు: ఒంటిమన్ను నలిపి పెట్టదు, ఒంట్లో సరిగాలేదు, ఒళ్లు నీరుపట్టింది, నీరు పోసుకొంది.

కడుపు: ఆకటికడుపు, కడిపెడుబిడ్డలు, కడుపుకోత, కడుపుతీపు, కడుపు నిండా అన్నం – కంటినిండా నిద్ర ఎఱగడు, తెగదిన్నాడు, కడుపు నొప్పి, కడుపుపండింది, కడుపుమంట, కడుపులోనీళ్లు కదలకుండా వచ్చినాము, కాళ్ళుకడుపులు పట్టుకొన్నాను, నిండుకడుపు, పరగడుపు, పైగడుపు, బానకడుపు, మీ గడుపు, లే గడుపు, లోగడుపు.



కణత: కడతల

కళ్ళు: కంట వత్తి వేసుకొన్నాడు, కంటిఅద్దము, కళ్ళజోడు, ముక్కద్దం, సులోచనాల జోడు, కడుపునిండా అన్నం కంటినిండా నిద్ర ఎఱగడు, కంటికి మంటికి యేకధారగా ఏడ్చాడు, కంటినలుసు, కంటి పుసి కారుతున్నది, కంటిపోటు, కాయకన్ను.

కాళ్లు: ఈచకాళ్ళు పద్దవి, కాటికి కాళ్లు సాచుకున్నాడు, కాలిగుల, కాలి ముల్లు, కాలుదువ్వి కజ్జా కొచ్చినాడు, కాలు సాగింది, కాళ్ళ తీపు, కాళ్ళు కడుపులు పట్టుకొన్నాను, తీతువు కాళ్ళు, పట్టుకొన్నవి చేతులు గావివి కాళ్ళు, పాము పరుగు, బారగాళ్ళు.

కుత్తుక: కుత్తికంటు (కుత్తికను ఆనుకొని ఉండే హారం), గువ్వగుత్తిక (హీన స్వరం), డగ్గుత్తిక.

కేశాలు , కేశాలంకరణ: నిడు వెంట్రుక నెట్టినాడు, చిట్టివెంట్రుకలు, కొండి సిగ, జారుముడి, దూముడి, నూనెముడి, ముచ్చటముడి, కొప్పు, చెంపకొప్పు, సేసకొప్పు.

గడ్డం : చిట్టిగడ్డము, పాయగడ్డము.

గుండె : గుండెకాయ, గుండెతాళం, గుండెనంజు, గుండె పోటు

గొంతు : గొంతుకోత, గొంతునొస.

చంక : చంకలో బిడ్డ.

చన్నులు : చంటిబిడ్డ, చనుగురుపు, చనుబాలు, చనుమర, చన్నుకుదురు.

చీలమండ : చీలమండలు.

చెక్కులు/ చెంపలు/ బుగ్గలు :చక్కిలిగిలి, చెంపపగిలింది, లెంపకాయ, మగ చెంపలు, బుగ్గబూరెలు, బుగ్గపోట్లు.

| | |
|---|---|
| చెవి | : ఆఱోచెవిన పడకుండా, కర్ణకఠోరంగా ఉంది, చెవి కొఱికి, చెవిగులివి, చెవిపోటు, చెవిలో ఊదాడు, చెవిలో చీము |
| చేయి | : చేతాగాదు వాతాగాదు, చేతికి వుండు పుట్టింది, చేయాడలేదు, పట్టుకొన్నవి చేతులుగావివి కాళ్ళు. |
| జబ్బ | : జబ్బ చఱచినాడు. |
| డొక్క | : డొక్క శుద్ధి |
| తల | : తలంబ్రాలు, తలకాయ, తలనాదు, తలపండు పగిలింది, తలమాద, తలమునకలు, బుఱ్ఱకాయ బుఱ్ఱగుజ్జు, బోడితలకు బొడ్డు మల్లెలు, బోడిపెద్దమ్మ, బోడిముండ, మాడ (డు)ట్టు, మొట్టికాయ. |
| తొడ | :తొడపాశము, లోదొడ. |
| నసాళం | : నసాళం అంటింది. |
| నాలిక | : కొండ నాలిక |
| నోరు | : చేతగాదు వాతాగాదు (వాయి= నోరు), చొల్లు నోటివాడు, తెఱ్ఱనోరు, నోటిచొల్లు, నోటిత్రేగుడు (లాలాజలం), నోరాడలేదు. |
| పళ్ళు | : గొగ్గిపల్లు, పంటిపోటు, పదహారుపళ్ళు బైటపడ్డవి, పలుగురుపు, పుప్పిపల్లు. |
| పిక్క | : పిక్కబలిమి. |
| పీక | : పీక సన్నం. |
| పెదవి | : సెలవి (పెదవి) వాఱ నవ్వు. |
| పొట్ట | : ఊదపొట్ట, పొట్టకాయ, పొట్టకోసినా అక్షరం ముక్కలేదు, పొట్ట పగిలేట్లు నవ్వాడు. |
| భుజం | : బుజాలు కలుపుకొన్నారు, బుజాలు మూడయినవి. |



| | |
|---|---|
| మడమ | : మడమశూల. |
| మణికట్టు | : మణికట్టు. |
| మనసు | : మనసులో మనసు. |
| మీగాలు | : మీగాలు. |
| మీచెయ్యి | : మీచెయ్యి. |
| మోచెయ్యి | : మోచెయ్యి. |
| మీసాలు | : నూనూగు మీసాలు, బుఱ్ఱమీసాలు, మీసం దువ్వినాడు, మీసం మెలివేసినాడు. |
| ముక్కు | : పీనస= పడిశం, ముక్కుమునగా దిన్నాడు |
| ముచ్చిలిగుంట | : ముచ్చిలిగుంట. |
| ముడ్డి | : ముడ్డికుదురులేదు, ముడ్డిమంట. |
| మెడ | : మెడకంతి, మెడకాయ, మెడజీవాలు, మెడలు లాగుతున్నవి. |
| రొండి | : రొంటిగజ్జి, రొంటితీట |
| రొమ్ము | : ఎదురురొమ్ము, రొమ్ములకుంపటి, రొమ్ము విఱుచుకు తిరుగు తాడు, ఱొమ్ముగూటం |
| వయస్సు | : పైలాపచ్చీస్ వయస్సు, పాలపొంగు వయస్సు, మూడుకాళ్ల ముసలి. |
| వీపు | : వీపు విఱిగేటట్లు మోశాడు. |
| వెన్ను | : వెన్నుపాము విరిగింది, వెన్నుపీట. |
| వేలు | : వేలు మణిచి లెక్కపెట్టి చెప్పు, వేలు వంచలేదు |

**ఇతరాలు**

| | |
|---|---|
| కాలకృత్యాలు | : ఒకటికి వెళ్ళింది, చెంబు పట్టుక వెళ్ళింది, రెంటికి వెళ్ళింది,. |

ముట్టు : చెంగుమాసింది, బైట ఉన్నది, వెలుపట ఉన్నది.

ఇతరాలు : అక్కుగొఱ్ఱు, ఏనుగుగజ్జి, గిల్లికజ్జాలు, చావచఱచినాడు, చావ దిన్నాడు, చెట్టపట్టాలు పట్టుకు వచ్చాను, చెమటకాయ, జవసత్తువ లుడిగినవి, జుబ్బన జూరలాడిరి, నల్లదబ్బ, నిక్కి నీలిగి పండు కొన్నాడు, మూడంకెవేశాడు, నిలువుజీతము, నీరు చుఱుకు, పందల, పట్టపగ్గాలు లేవు, పడతల, పణతల(పణక), పఱ్ఱవంట, పురిటికాయ, బిడ్డకుట్టు, మందల, మదపిట్ట, ముక్కోపము, మూడవ హస్తం ఉంది, సూకరాలు (?)

## 4. జంతువర్గం

ఉడుత : ఉడతాభక్తి

ఎద్దు : ఎద్దుకేం తెలుసురా అటుకుల రుచి

ఏనుగు : అజ గజాంతరం, ఏనుగుకన్ను, ఏనుగుతొండ మంతధార, ఏనుగుబాట, గజకచ్ఛపాలపోరు, గజ కబళము, గజగమనం, గజచర్మం, గజనిమీలితం, గజనిమ్మపండు, గజశ్రద్ధ, గజస్నానం, గజాంతైశ్వర్యం

ఒంటె : ఒంటెనడక, ఒంటెబరువు

కప్ప : కప్పగంతులు, కప్పపోటు, కప్పయెలుగు, కప్పల తక్కెడ, కప్పలబెకబెక, బావురుకప్పకాకి : కంపనుబడ్డ కాకిలాగా, కాకిగోల, కాకిచూపు, కాకిపగ, కాకిపిల్ల కాకికి ముద్దు, కాకిముక్కుకి దొండపండు

కుక్క : కాట్లకుక్క, కుక్కజుట్టు, కుక్కతోక, కుక్క పీకులాట, కుక్కబుద్ధి, కుక్కమూతిపింద, కుక్కవిశ్వాసము, చిత్త కుక్కలు, చిఱుత కుక్కలలాగు, దాలిగుంజ కుక్క

కొంగ : కొంగకాళ్ళు, కొంగనడక, కొంగముక్కు, కొంగమెడ, కొంగరెక్కలు, కొంగలమల్లాయకొండ (కథ ఉంది)



కోకిల : కాకీకోకిల చందము, కోకిలస్వరము

కోడి : కోడికునుకు, కోడికూత, కోడి కొక్కరింపు, కోడినిద్ర, అంబారీపుంజు, పుంజు కూతపట్టింది.

కోతి : కోతికడుపు, కోతికి కొబ్బరికాయ, కోతి కొండెక్కింది, కోతి కొమ్మచ్చులు, కోతిగంతులు, కోతిచేష్టలు, కోతి ముడ్డిమామిడి, కోతులకిచకిచ

గరుడపక్షి : గరుడముక్కు

గాడిద : అవసరమయితే గాడిద కాళ్లయినా పట్టుకోవలెను, గాడిదకాళ్ళు, గాడిద కూసినా వదలడు, గాడిదకేం తెలుసురా గందంపొడి వాసన, గాడిదకొడుకు, గాడిద గుడ్డు (కథ ఉంది), గాడిదతన్నులు, గాడిద నడక, గాడిదపిల్ల కోమలికము, గాడిదబరువు, గాడిద వాలకం.

గుఱ్ఱం : గుఱ్ఱపువెంద్రుక, గుఱ్ఱపుసవారి నా మీద, ఘోటక బ్రహ్మచర్యము, వాజీకరణము

గొడ్డు : పోట్లగొడ్డు

గొఱ్ఱె : కొండగొఱ్ఱె, గొఱ్ఱెతలకాయ, గొఱ్ఱెలమంద, చింబోతు చీదర

గౌళి : గౌళిపలుకు

చలిచీమ : గండుచీమ పట్టు, చలిచీమల్లే జారినాడు

చిలుక : చిలుకచెంబు, చిలుకపలుకులు పలుకుతాడు, చిలుకముక్కు, చిలుకల కొలికి, బొగ్గుల్లో రామచిలుక

చేప : చేపకన్ను, సొరకన్ను, సొరముల్లు

జలగ : జలగపట్టు

| | |
|---|---|
| జోరీగ | : జోరీగ |
| దేగ | : దేగకన్ను, దేగాట |
| తీతువుపిట్ట | : తీతువుపిట్ట రాయబారము (కథ ఉంది) |
| తుమ్మెద | : తుమ్మెదమోత |
| దోమ | : దోమతెర |
| నక్క | : తోకతెగిన నక్కలా అరిచాడు, నక్కజిత్తులు, నక్కటక్కులు, నక్కను త్రొక్కి వచ్చాడు, నక్క వినయము, నక్కెదురు, నక్కవేటకాడు (కథ ఉంది) |
| నల్లులు | : ఎండలో నల్లులు మాడినట్లు మాడినాము |
| పంది | : పందికి మల్లె బలిసి ఉన్నాడు, పందికేం తెలుసురా పన్నీటివాసన, పందికొవ్వు, పందినడక, పందిపెంట |
| పాము | : ఏ పుట్టలో ఏ పామున్నదో? మన్నుదిన్నపాము |
| పిట్ట | : పిట్టకడుపు, పిట్టకథలు, పిట్టకూతపట్టింది, పిట్టగూడు, పిట్టపోరు |
| పిచ్చుక | : ఊరపిచ్చుక లేహ్యం, పిచ్చిక గూడు, పిచ్చికగూడు వలె ఉంది తల, ఆయన బంగారు పిచ్చిక |
| పిల్లి | : పిల్లి గుడ్డిదైతే ఎలుక ఏదో చూపుతుంది, పిల్లి పిండాలు కోరుతుంది, పిల్లిపెంట (కథ ఉంది), పిల్లి పొంచుండడం |
| పీత | : పీతబొక్క |
| పులి | : పులిమీదపుట్ర |
| మిడుత | : మిడుతంభట్లు జోస్యం (కథ ఉంది), మిడతల దండు |



| | |
|---|---|
| మేక | : కంచిమేక, గడ్డం వపనముచ్యతే (కథ ఉంది) మేకపోతు గాంభీర్యం, మేకఋపు, మేకలమంద, మేక వన్నె పులి |
| లేడి | : లేడిపరుగు |
| సింహం | : సింహంమెడగంట, సింహకేసరము, సింహ గర్జనము, సింహతలాటము, సింహమధ్యము, సింహముఖము, సింహస్వప్నము, సింహాసనము, సింహావలోకనము. |

## 5. నిందావర్గం

నిందావర్గంలో ఆరోపాలు పదాలు – పదబంధాలు, జాతీయాలు, నిందావాక్యాలు, సామెతలు అని నాలుగురకాలుగా విభజించబడ్డాయి.

**నిందాపదాలు– పదబంధాలు**

| | |
|---|---|
| అన్న | : దద్దన్న, దేబెన్న, పెద్దన్న |
| అమ్మ | : ఏడుపుమూతి పెద్దమ్మ, కథలకామమ్మ, దద్దమ్మ, ముంగిసానమ్మ |
| కాడు/గాడు | : ఎదురుత్తరంగాడు, గందరగోళగాడు, గళగ్రాహి గాడు, గుండేలుగాడు, గుభేలు దస్త్రంగాడు, చిసీంద్రీగాడు, జుట్టుపోలిగాడు, తంటసంగాడు, లొడారి బుచ్చిగాడు, షాకోత్వమిస్తేగాడు, స్తంభం చాటుగాడు, బుడ్డకేతిగాడు, బొమ్మలాటలో హాస్య పాత్రలు. |
| కాయ | : బ్రహ్మకాయ, మొట్టికాయ, శుంఠకాయ |
| కాలము | : ఏడుకాలము, పొయ్యేకాలము |
| కొడుకు | : తొత్తుకొడుకు, ముండకొడుకు, లంజకొడుకు |

కోరు : కజ్జాకోరు, దగాకోరు, పుండాకోరు, బడాయికోరు, లుచ్చాకోరు

చండాలుడు : అంకచండాలుడు, కర్మచండాలుడు, పరమ చండాలుడు

చీమ : కండచీమ, చలిచీమ

చోరు : భటాచోరు

జెట్టి : జెట్టానజెట్లు

దొంగ : గజదొంగ, జగాదొంగ, పచ్చిదొంగ

పుట్ట : నిలువెల్లా బొంకులపుట్ట

ముండ : తుప్పతలముండ, బండముండ

మొండి : చెండిమొండి, పరమమొండి

రాముడు : అగ్గిరాముడు, దండగరాముడు, దద్దిరాముడు, బుగ్గిరాముడు, సన్నాసిరాముడు, సాపాటురాముడు

రాయడు : గుండారాయడు, గోచిపాతరాయడు, జంబాల రాయడు, డాబులరాయడు

వెధవ : చవటకాళ్ళవెధవ, చవటవెధవ, చెవులుతెగిన వెధవ, చొల్లునోటివెధవ, త్రాగుబోతువెధవ

ఇతరాలు : అడ్డలపాప, అధికప్రసంగి, అబద్ధీకుడు, అబ్బే, అసంబద్ధ ప్రలాపి, ఆతతాయి, ఇంటావంటా లేని బుద్ధులు, ఉక్కుపిండము, ఎద్దుమొద్దు, ఎడమాటలు – పెడమాటలు, ఏబ్రేసి, ఏకాక్షి, ఏడుపులు పెడబొబ్బలు, ఒంటికట్ట రామలింగాయ, కంకర పీచు, కాస్తా కూస్తానా, కండకావరం, కండక్రొవ్వు, కయ్యాలకామి, కాకిపండ్లు, కుంక, కుండగోళకుడు, కొంటె కోణంగి, కొరవిదాలి, కొసవెట్టి, గండరగండడు,



గండరగూళడు, గలగుండు, గాడిదెలాగు, గుండు గొయ్య, గూడు పుఠాణి, ఛావలేక రాచి, చింతచెట్టుకు కట్టిన చిల్లి డబ్బా, ఛా ఛా, ఛీ ఛీ, జగజెట్టి, తంత్రగొట్టు, తారుపుల గంగాధరుడు, తిండిపోతు, తిక్కశంకరయ్య, తిరుగుబోతు, తేభ్యం, దగుల్బాజీ, దబ్బరాయగిన్నె, దుండగీడు, దుక్కదుంగ, దున్నపోతు మహారాజులుంగారు, దేశద్రిమ్మరి, దేశవాళీ గోంగూర, నవ్వులచేటు, పత్తిత్తు, పలగాకి, పిచ్చుకుంచం, పిచ్చిపుల్లయ్య, పిడివాదము, పిసిని గొట్టు, పున్నతేలు, పెండ్లి పెటాకులూను, పేలుదు గాయ, పొట్టలో సున్న, పోరంబోకు, బడుద్ధాయ (డబిద్ధాయ వికృతి) బోకి, మాయదారివాడు, ముండమోపి, ముండల ముఠాకోరు, ముక్కోపి, మొండిఘటం, యంబేద, యంబ్రహ్మ, రచ్చబండ, రణగుణధ్వని, రణపెంకె, రణాకతాయ, రాతినార, రాలుగాయ, రాళ్ళవాన, ఱంకులాడి, వత్తుథ, పొట్టలో సున్న, వెట్టి వెంగళప్ప, సత్యకాలం, సొరకోతలు

జాతీయాలు : పదబంధాలు విలక్షణంగా అర్థం ఇస్తుంటే అవి జాతీయాలు (Idioms) అవుతాయి. నిందావర్గం లోని జాతీయాలు ఈ క్రిందివి.

అగస్త్యభ్రాత, అచ్చోసిన ఆంబోతు, అర్ధచంద్ర ప్రయోగం, ఆతతాయ అగ్రపాకం, ఇంగువ కట్టిన గుడ్డ, ఊరిబసివి, ఎంగిలిమంగలం, ఎత్తువారి చేతిబిడ్డడు, ఏడోగ్రహం, కప్ప ఎలుగు పాము, కప్పల తక్కెడ, కాట్లకుక్క, కూపస్థ మండూకం, కొంగజపం గాదు, కొఱకంచు, కొఱకరానికొయ్య, కైంకర్యపరుడు, క్షామదేవత, గంపశ్రాద్ధం, గచ్చపొద, గయ్యాళిగంప (గయ్యాళికంప), గాడిదగ్రుడ్డు, గుండెలు తీసిన

బంటు, గోడమీది పిల్లి, గోముఖవ్యాఘ్రం, గ్రంథ సాంగుడు, చిచ్చుఅపిడుగు, చిట్టిపిడుత, చిట్లకొఅవి, చెట్లమీద గట్లమీద, చేటప్పులు, తెచ్చుకొని, జిగురుగండె, తరగని దుంప, తల్లిచాటు బిడ్డ, తెరువుపెసరు, తేనె పూసిన కత్తి, దండగశ్రాద్ధం దరిద్రదామోదరుడు, దేవాంతకుడు, ధార్ష్టీకప్పంతులు, నంగనాచి, నక్షత్రకుడు, నిరక్షరకుక్షి, నివురుగప్పిన నిప్పు, నేతికుండపై ఎలుక, పంచా దించడు, పక్కలో బల్లెం, పక్కలోపోటు, పరమానందయ్య శిష్యులు, పల్లెటూరి గబ్బిలం, పానకంలోపుడక, పాము చెవులు, బండా యానుగ్రాహి, బెల్లంకొట్టినరాయి, బొగ్గుల్లో రామచిలుక, మళ్ళు గుమ్మడికాయ, ముళ్ళ ముప్పి, మెడచుట్టినపాము, మెడసన్నం మింటడు, మేకవన్నె పులి, మేకపోతుగాంభీర్యం, మొండిశిఖండి, మొద్దు రాచిప్ప, రామబాణం, రుద్రాక్షపిల్లి, రొమ్ముల కుంపటి, లంకణాలబోటు, వినపన గొయ్య, వెన్నెల విసనకఱ్ఱ, శకునాల పక్షి, శనిగ్రహం, శుక్రాచార్యుడు, శుద్ధబుద్ధావతారం, శ్రీరంగనీతులు, సంతతగరు, సన్నికలురాయి, సవతితల్లి ప్రేమ, సింహం మెడగంట, హృదయశల్యమ్.

నిందా వాక్యాలు : దండగట్ట, పుట్టికొన్ని- పుట్టక కొన్ని, ఉట్టికట్టుకు ఊరేగుతాడు, బుద్ధి గడ్డితిన్నది, పుల్లింగాలు పెడతాడు, చించి సీసం పోస్తాడు, చచ్చిన చావయింది, నందివలె నడిచి – పందివలె పాకాడి – గుర్రం అంత పరుగిచ్చి యేనుగంత సత్తువిచ్చి; మింగి మీదులు చూస్తున్నాడు, నిలువెల్లా బొంకులపుట్ట, ఉప్పన మాటలు చెప్పి, తడిమన్ను పొడిమన్నుగా తిరిగాడు



ప్రశ్నార్థకాలు : ఎక్కడ లోకం? ఎక్కడ కథ?; లోకమో పాడో? సర్గమో? మోక్షమో? ఎవరికి ఎవరు?, వాడేమి, వాడి బిసాతేమి?, ఇస్తావా,చస్తావా?, చేతులు పొడుగని మూతులు పొడుస్తావా? ఏడ్చావులే!

చదువు, తెలివి, శక్తి : చదువు చట్టుబండలైంది, చదువు దిగనాసిల్లి పోయింది, చదువు లేదు సంధ్యాలేదు, పాండిత్యం లేకపోయినా పలగాకితనం ఉంది, ఓ అంటే నా రాదు, పొట్టపొడిచినా అక్షరంలేదు, తెలివి తెల్ల వారింది, వేలు వంచలేవు, చేతా గాదు వాతా గాదు, పంచాడించడు (?)

లేదు, లేడు, లేవు : అతీ గతీ లేదు, అదుపూ ఆజ్ఞాలేదు, ఛీ అంటే సిగ్గు లేదు, దండించే దాత లేడు – మర్దించే మామ లేడు, దయాధర్మంలేదు, దిక్కూలేదు– దిశాలేదు, నీతినియమాలు లేవు, న్యాయానికి కాలం లేదు, పట్టపగ్గాల్లేవు, భయభక్తులు లేవు, సిగ్గూలేదు – ఎగ్గూలేదు.

శాపనార్థాలు : దుంపతెగ, తాడుతెగ, దాని ముండమొయ్య, దాని సిగ్గొయ్య, నీ కడుపు కందవిత్తు గాను, నీ చావు నిచ్చావు గాను, నీ కడుపుడక– పెండ్లికొడక, నీ తలకాయ, నీ తాడూరేగ, నీ నోట్లో కరక్కాయ, నీ పుట్టెడు బూజపట్టుకొని నా పందుం పారబోస్తావా? నీ బొడ్డు పొక్కా, నీ యిల్లు నేలగట్ట, నీ శ్రాద్ధం, తస్సదియ్య, తస్సచెక్క, తస్సగొయ్య, ధూత్తేరే, పాడె గట్ట, దిష్టిపిడతలా తలకాయ నీవూను

నుడికట్టు తిట్లు : తికోడేవానసిరా (తిప్పి చదివితే) రాసినవాడేకోతి, దడిగాడువానసిరా (తిప్పి చదివితే) రాసినవాడు గాడిద

నిందా సామెతలు :

అటు పోతే గోడపెట్లు – ఇటుపోతే చెంపపెట్లు
అడ్డగంధం – బుడ్డతీర్థం
అతిరహస్యం బట్టబయలు
అని అనిపించుకోడం అత్తగారా నీ స్వభావం
అర్ధాన్నం శత్రుమధ్యము (?)
ఆడలేకపోతే మద్దెల వోడు
ఆడవారి మాటలు అద్దంలో తేటలు
ఆడవాళ్ళమాట నీళ్ళమూట
ఆర్చేవారు తీర్చేవారు లేరు
ఇంటికి జేష్టాదేవి– పొరుగింటికి శ్రీమహాలక్ష్మి
ఇంట్లో వెంకంబట్లు – బయట కుంకం బట్లు
ఉన్నమాటంటే ఉండూరు అచ్చిరాదు
ఎగిరిపాటు ఎక్కువ – జరుగుపాటు తక్కువ
ఎదటున్నవాడు పెండ్లికొడుకు
ఏకు మేకయి కూచ్చున్నాడు
ఏడ్చి మొహం కడుక్కున్నట్టుంది
ఏతి అంటే ప్రైతి అంటాడు
ఏరుదాటి తెప్ప తగులవేస్తాడు
ఏలేందుకు ఊళ్ళు లేవుగాని– ఎత్తుకు తినేందుకు లేకపోయినయ్యా!
ఒకడే కొడుకని గడ్డపారతో ముక్కు కుట్టిందట
కంటికి పెట్టేది తుంటికి పెట్టితే
కట్టివిడిచిన దూడ
కన్నులేకపోతే కలియుగంలేదు
కడుపా? కళ్ళేపల్లి చెరువా?
కఱ్ఱలేని వాణ్ని గొఱ్ఱె కరిచింది
కలిగీ కర్మం లేకా దరిద్రం



కాలే కడుపుకు మండే గంజి
కొత్తనీరువచ్చి పాతనీరు కొట్టుకు పోయింది
గంతకు తగిన బొంత
గారాం గజ్జల కేడిస్తే – వీపు దెబ్బల కేడుస్తుంది
చిల్లిపేరే తూటు
చెట్టయి వంగంది మానై వంగుతుందా?
చెప్పులోని రాయి
తాడెక్కేవాణ్ణి ఎందాకా ఎగసనదోస్తారు?
తుడుందగ్గర నుంచి దేవతార్చనదాకా
తెలివి ఒకరి సొమ్మా? బెస్త గుఱ్ఱమా?
త్వం శుంఠ అంటే త్వం శుంఠ
దంచినమ్మకు బొక్కినదే కూలి
నాలుక బెల్లము ఎద కత్తెర
నువ్వులూ నూనా ఒకటే– తెలుకులవాడే తేడా!
నెత్తిగాలము – నోటి తాళము
పందిలి యిల్లవుతుందా?
పాడు ఊళ్ళు పట్నాలైనవి
పిండివంటలు – పిడక మంటలు
పిలువపేరూ – అరవ కాకీ లేకుండా
పుంటికి పుల్ల మొగుడు
పుట్టని బిడ్డకు పూలవరహాలు
పుణ్యానికి పోతే పాపం ఎదురు వచ్చింది
పులిపక్క జోరీగ
పైకి బొడబొడ – లోపలికి లొడలొడ
పైన పటారం లోన లొటారం
పొంగిందంతా పొయిపాలు
బంతిలో బలపక్షం
మాటలకు బ్రహ్మకాయ

మాటలు మదూళ్ళు దాట్తవి – కాళ్ళు గడపదాటలేవు
ముందుంది ముసళ్ళ పండగ
మొండి గురోర్బండ శిష్యః
మొఖం చూస్తేనే తెలుస్తుంది మీగాళ్ళ వాపు
మొగుడు విడిచిన ముండ (మబ్బు విడిచిన యెండ,
– వంచి విడిచిన మండ)
రాయి గుద్దేదేం? చెయ్యి కట్టేదేం?
లోకులు పలగాకులు
వంకాయనాడు లేనిది – టెంకాయనాడు వస్తుందా?
శుష్కప్రియాలు శూన్యహస్తాలు
శెట్టి వున్న చోటు పట్నం
శ్రుతిమించి రాగాన పడింది
సర్వం జగన్నాథం
సూది వెనక దారం

**6. ప్రశస్తివర్గము:**

అంబాజీ పేట : అంబాజీపేట ఆముదము.
అద్దంకి : అద్దంకి నాచారు.
అద్దేపల్లి : అద్దేపల్లి ఆముదం.
అరవ: : అరవసాంబారు.
ఆత్రేయపురం : ఆత్రేయపురం వంగవరుగు.
ఉద్దండపురం : ఉద్దండపురం చేతికఱ్ఱలు.
ఉప్పాడ : ఉప్పాళ బట్టలు.
ఏలూరు : ఏలూరిమేళము, ఏలూరి సానిమేళము, ఏలూరు తివాసీలు.



ఒంగోలు : ఒంగోలు గిత్తలు.
కంచి : కంచి కామాక్షి, కంచి చీరలు, కంచి మేకలు.
కందుకూరు : కందుకూరి దుప్పట్లు.
కంభం : కంభం చెరువు.
కడప : కడప కూజాలు, కడప ఖూనీ, కడప రాళ్ళు
కరవది : కరవది బ్రాహ్మలు.
కలువాయి : కలువాయి వేదాంతము
కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం కంబళ్ళు.
కాకవాక : కాకవాక శ్రౌతం.
కామవరం : కామవరపు జీడి
కారంచేడు : కారంచేడు బక్కదున్న.
కాళహస్తి : కాళహస్తి కంచు.
కావలి : కావలి కనుగోళమ్మ.
కావేరి : కావేటికాల్వలు.
కూచిపూడి : కూచిపూడి భాగవతులు.
కృష్ణాతీరం : కృష్ణాతీరస్వాధ్యాయం.
కొండపల్లి : కొండపల్లి బొమ్మలు.
కొండవీడు : కొండవీటి చేంతాళ్ళు.
కొండాపురం : కొండాపురం వేరుసెనగ.
కొంపల్లి : కొంపల్లి చెరువు
కొలనుపాక : కొలనుపాకగుంటలు
కొల్లాపురం : కొల్లాపురం మహాలక్ష్మమ్మ

| | |
|---|---|
| కొల్లేరు | : కొల్లేరుసరసులు |
| కోటిపల్లి | : కోటిపల్లితీర్థం, కోటిపల్లి సంతలు |
| కోదూరు | : కోదూరి నారింజలు |
| కోనసీమ | : కోనసీమ కొబ్బరి, కోనసీమ సాహిత్యం |
| కోలారు | : కోలారు కంబళ్ళు |
| గంగా | : గంగాస్నానం |
| గండవరం | : గండవరం వైష్ణవం |
| గాజులమండెం | : గాజులమండెము గాజులు |
| గుంటూరు | : గుంటూరి శివుడిబావి, గుంటూరు గోంగూర, గుంటూరు దోస, గుంటూరు నీళ్ళు, గుంటూరు లడాయి. |
| గునుపూడి | : గునుపూడి జంగాలు. |
| చంద్రగిరి | : చంద్రగిరి చెఱకు |
| చిత్తూరు | : చిత్తూరు కంద, చిత్తూరు చింతపండు |
| చీమకుర్తి | : చీమకుర్తి చేమ |
| చీరాల | : చీరాల చీరలు |
| జయపురం | : జయపురం జ్వరము |
| తంజావూరు | : తంజావూరి నాయకసానులు, తంజావూరి సత్రం |
| తాటిపాక | : తాటిపాక జినదేవుడు |
| తాడిపర్తి | : తాడిపర్తి నెయ్యి |
| తిరుచానూరు | : తిరుచానూరి పంచమి. |
| తిరుపతి | : తిరుపతి క్షౌరము, తిరుపతి గొడుగులు, తిరుపతి బొమ్మలు, తిరుపతి సానలు |



| | |
|---|---|
| తుంగా (నది) | : తుంగాపానము |
| తుని | : తుని నూనె |
| తెలుగు (జాతి) | : తెలుగు గోంగూర |
| దిగువపాలెం | : దిగువపాలెపు రచ్చబండ |
| దుమ్ము గూడెం | : దుమ్ముగూడెం పెసలు |
| దూపాడు | : దూపాడు గిత్తలు |
| ధనకొండ | : ధనకొండ అంకమ్మ |
| ధర్మవరం | : ధర్మవరం చీరలు |
| ధూళిపూడి | : ధూళిపూడి సిళ్ళు |
| నగరి (నగరం) | : నగరి మేళము |
| నారాయణవనం | : నారాయణవనం నేత |
| నెల్లూరు | : నెల్లూరి నెఱజాణలు, నెల్లూరి బియ్యం, నెల్లూరి రెడ్లు |
| పంచారామములు | : ద్రాక్షారామం, అమరారామం (అమరావతి), కొమరారామం, భీమారామం, క్షీరారామం. |
| పట్నం: | పట్నం మోసం |
| పల్నాడు | : పల్నాటి జొన్నలు, పల్నాటి పదాలు |
| పాలగడ్డ | : పాలగడ్డోదకం పీత్వా మర్నాడే మరణం ధ్రువం |
| పుంగనూరు | : పుంగనూరి పశువులు |
| పెంటపాడు | : పెంటపాటి బైరాగులు |
| పెండ్యాల | : పెండ్యాల చింతపండు |
| పెద్దాపురం | : పెద్దాపురం ఫకీరునుయ్యి, పెద్దాపురం బచ్చలి, పెద్దాపురం బెల్లం |

పెనుగొండ : పెనుగొండ ఉరుసు, పెనుగొండ దానిమ్మ, పెనుగొండ ద్రాక్ష, పెనుగొండ బాపయ్యచెఱువు.

పొందూరు : పొందూరు ఖద్దరు

పొన్నపల్లి : పొన్నపల్లి శ్రౌతం

బందరు : బందరు కలంకారీ, బందరు చెప్పులు, బందరు వంకాయలు, బందరు బడాయి, బందరు లోటాలు, బందరు లడ్డులు.

బరంపురం : బరంపురం కంచు, బరంపురం పట్టు

బళ్ళారి: బళ్ళారి కంబళ్ళు

బాపట్ల : బాపట్ల వంకాయలు

బిక్కవోలు : బిక్కవోలి తూము

బెజవాడ : బెజవాడ కనకదుర్గ, బెజవాడ యెండలు

మంగళగిరి : మంగళగిరి గాలిగోపురం

మంథెన : మంథెన ఘనపాఠం

మదారుసాహెబు : మదారుసాహెబు మస్తానమ్మ

మన్యం : మన్యపు జ్వరము

మరిడీ : మరిడీ మహాలక్ష్మమ్మ

మల్లంద్రం : మల్లంద్రంశ్రౌతం

మాచెర్ల : మాచెర్ల రథం

మార్కాపురం : మార్కాపురం పలకలు

మైలపురం : మైలవరపు పాత్రలు

రాయలచెఱువు : రాయలచెఱువుతూము



రెంటచింతల : రెంటచింతల రాళ్ళు

రేగతోట : రేగతోటకూరకాడలు

రేపల్లె : రేపల్లె గొడుగులు

లంక : లంక పొగాకు

లేపాక్షి : లేపాక్షి బసవన్న

వజ్రకరూరు : వజ్రకరూరు వజ్రాలు

వడ్లపూడి : వడ్లపూడి నారింజలు

విజయనగరం : విజయనగరం వీణ

వినుకొండ : వినుకొండ నిమ్మలబావి

వెంకటగిరి : వెంకటగిరి వేశ్యలు

వెల్లూరు : వెల్లూరి వేమాలబావి

శాయపురం : శాయపురం బ్రాహ్మలు

శ్రీరంగం : శ్రీరంగం ముక్కోటి

శ్రీశైలం : శ్రీశైలం శివరాత్రి

సైదాపురం : సైదాపురం రాచ్చిప్పలు

హిందూపురం : హిందూపురం బెల్లం

# అనుబంధం

## (శాస్త్రిగారి మూలవ్యాసం)

# గాలికబుర్లు*

పాటలు, పదాలు, పొడుపుకథలు, సామెతలు, పలుకుబళ్లు, నానుళ్లు, దేశీయములు, నొడికారములు, జాతివార్తలు, చమత్కారములు, పొడుపు పద్యములు, చాటుధారలు, లక్షణోదాహరణములు మొదలయిన వాటిని, భాషాసస్యపు పంటలలో ఇదివఱకు సేకరముగాక గాలికి కొట్టుకొనిపోతూ ఉండే చెదరుడు, రాలుడు, పరిగగింజలను, బిచ్చగాడినై ఊళ్ళూనాళ్ళూ తిరుగుతూ, ముప్పైయేళ్ల ముందు నుండి ఎక్కడపడితే అక్కడల్లా యేరుకు తెచ్చుకుంటూ ఉన్నాను. వాటిలో, ఏవో కొన్ని ప్రకటించినాననుకొంటున్నాను. భారతిలో పూర్వము నేను బాలభాష అనే పేరుతో అప్పుడప్పుడు ప్రకటిస్తూ వచ్చిన వాటిని, నేను పుస్తకరూపముగా ప్రకటించవలెననుకొంటూ ఉండగానే అఱ కొఱగా ఎవరో ఒకరు ఎత్తి పుస్తకీకరించుకొన్నారు. శ్రీ కామేశ్వరరావుగారి 'పాతపాటలు' కాదు. అది వారి స్వార్జితమే. కడచిన ఏప్రిల్ 25 తేదీని (1943) నేను రేడియోలో ప్రసంగించిన విషయము[1]– ఆంధ్రపత్రికలో కూడా అప్పుడు ప్రకటితమయినది. అందు తెలుగు సామెతలెవరో పలువురు ప్రకటించినారనీ పలుకుబళ్లూ (Phrases) నానుళ్లూ, లబ్జులూ–పలుకుగుత్తులు, అనే పేళ్లతో పేర్కొనదగినవాటిని ఆంధ్రప్రజల నాలుకల మీద నాట్యమాడుతూ ఉండే వాటిని ఎవరూ ప్రకటింపలేదనీ, వాటిని దేశము నలుమూలల వారు సేకరించడం మంచిదనీ భాషా క్షేత్రమును సర్వేచేయవలసి ఉన్నదని ప్రసంగించితిని. మాదిరి పలుకుబళ్ళను కూడా కొన్నింటిని పేర్కొంటిని. పదిహేనేండ్లకు పూర్వము నేను 'ఆనందవాహిని' అనే పత్రికలో అటువంటివాటిని కొన్నింటిని, ప్రకటించితిని. ఇంచుమించుగా నెలకింద శ్రీ నారాయణరావుగారు భాషాయజ్ఞము చేస్తున్నట్టున్నూ, అందు లక్షసామెతలను సంపాదింప బూనినట్లు వాటిని అకారాది క్రమమున కూర్చుచున్నట్లున్నూ ఆంధ్రపత్రికలో వ్రాసిరి. వారు ఆంధ్రవాఙ్మయ సముద్రమును పుడిసిలించి గుటకాయస్వాహా అంటున్న కుంభసంభవులు వారి పరిశ్రమకు వందనములు.

---

1. సాహిత్యము– అన్ని తరగతుల వారికి అనుభవింపదగి ఉండాలి.

*ఈ వ్యాసం "వ్యాసమంజరి'లో ప్రచురితం– మణిమంజరి ప్రచురణలు.

## వర్గవిభాగం

నేను సేకరింపగోరినవి వారు సేకరిస్తున్న సామెతలే కావు. కడచిన జూలై నెలలో నారాయణరావుగారు నేను సేకరించిన సామెతలు తమ కియ్య వలసినదిగా కోరిరి. సరే నన్నాను. సామెతలు వారు ప్రకటిస్తామంటున్నారు గనుక అవి అట్లే వారికి పంపిస్తాను. నేను సేకరించిన పలుకుబళ్ళను, నానుళ్ళను, లబ్జులను, పలుకుగుత్తులను నన్ను వారడుగనూ లేదు. నేనిస్తాననూ లేదు. గాబట్టి వానిని నేను ప్రకటించవలెననే తలుస్తున్నాను. నేను వానిని అకారాదిక్రమముగా, నిఘంటువుగా సేకరించడము లేదు. అమరము వలె మనుష్యవర్గము, జంతువర్గము, గ్రామవర్గము, జాతివర్గము, శరీరవర్గము, బాంధవవర్గము, నిందావర్గము, వ్యవహారవర్గము, నామవర్గము, కథావర్గము ఇత్యాది విధముల వర్గీకరించి వాటికి సంబంధించిన పలుకుబళ్ళను, ఆయా వర్గములలో కూరుస్తున్నాను. ఈ విధముగా సేకరిస్తే విషయము సులువుగా తేలుతుందనుకొన్నాను. నేను చేస్తూన్న తీరిది.

## బిరుదు వర్గము

పంతులు, పండితుడు, వజ్జలు, శాస్త్రి, అవధాని, భట్టు, భట్టారకుడు, భట్టరలు, జోస్యుడు, ఘటసాసి, చౌదరి, ఒజ్జ, వెజ్జు, ఉపాధ్యాయులు, నాయడు, నేడు, నీడు, భోజ, భుక్త, శర్మ, వర్మ, సెట్టి, రెడ్డి, రడ్డి, కాపు, అయ్య, అయ్యవారు, అయ్యవార్లంగారు, రాయడు, రాయలు, రాయనింగారు, రాయలవారు, అరసు, అన్న, అప్ప, గ్రామణి, లింగము, సాహెబు, భక్తుడు, బత్తుడు, శ్రేష్ఠి, అయ్యరు, గురుకులు, దాసరి, హంవీరుడు, నాయకుడు, వస్తాదు, బంటు, బంట్రౌతు, రౌతు, రావుత్తుడు, విద్వాంసుడు, శిరోమణి, రాజు, మహారాజు, సామంతుడు, చక్రవర్తి, సార్వభౌముడు, ప్రభువు, లెంక, నట్టువు, నట్టువొజ్జ, నట్టువోజ, వాగ్గేయకారుడు, బయకారుడు, కాడు, ఆడు, రావు, జీ, జియ్య, జియ్యరు, సింగు, గారు, లుంగారు, నింగారు, బహద్దరు, దొర, పేరు, వేలందు, జమీందారు, ముఖాసాదారు, జాగీరుదారు, దేశపాండ్యా, అగ్రహారికుడు, స్వామి, భట్టరు, భారతి, సరస్వతి, షాహుకారు, ఉ, ఉలు, మంత్రి, ప్రెగ్గడ, శర్మ, సోమయాజి, చయనులు, దీక్షితులు, పాకయాజి,



భొట్లు, ఆరాధ్యుడు, దేవర, గౌడు, లాలా, బాబు, గౌండ, మొదలియారు, భాగవతారు, ఓజ్, దత్తు, యాజి, పిళ్ళ, బోయ, తలారి, సాహు, సాహిణి, పాత్రుడు, మహాపాత్రుడు, గజపతి, జగపతి, ఆండి, ఆండారి, సన్యాసి, బైరాగి, దిగంబరి, ముని, యతి, యోగి, జోగి, గురువు, ఆసారి, ఆచార్యుడు, దుబాసి, అమ్మ, తాయి, సాని, దొరసాని, దేవేరి, దేవి, అమ్మాయి, ఆయి, గడసాని, అక్క, అత్త, అణ్ణి, అమ్మణ్ణి, ఇ, ఉలు, అమ్మ, చిట్టి ఇత్యాదులు.

## జాతివర్గము

వంట బ్రాహ్మడు, నీళ్ళబ్రాహ్మడు, బాపనకోపం, బాపన బొజ్జ, బ్రాహ్మణ వ్యవసాయం, పంచాంగపు బ్రాహ్మడు, బాపనపోటు, బాపనమ్మవారు, బాపన ఆశ, పప్పుబ్రాహ్మడు, బాపన పాలేరుతనము, జందెపుపోగు, బ్రహ్మచారీ శతమర్కటః, నకారగుడి, నియ్యోగినీటు, నియ్యోగినీలుగు, వైదీక చాదస్తం, వెర్రివెలనాట్లు, తెలగాణ్యపుతెలివి, తెలగాణ్యపు తెగులు, దుంపతెలగాణ్యం, చౌటితెలగాణ్యం, వైదికులువంటకు, నియోగులునీళ్ళకు, నియ్యోగి శ్రోత్రియం, వైదికికవిత్వం, కలంపోటు, కరణపుబిడ్డ, ఐతే ఆపస్తంబుడు, ప్రథమశాఖ ప్రాణఘాతకుడు, షడ్గుణ స్తెలగాణ్యకః, కాసలేయం నవిశ్వసేత్, మధ్యాహ్న మాలలు, వేపారి భోజనము, వేపారి వేషము, ద్రావిడ ప్రాణాయా మము, వైష్ణవుల తెరచాటు, అయ్యవార్లంగారి నట్టిల్లు, అరవ పితలాటకం, అరవరహస్యం, అరవగోల, వేగినాటి అప్పు, రాచపాడి, రాచమర్యాద, వెలమబంతి, వెలమవేషం, కమ్మసంసారం, కమ్మనీడ, కాపుబుద్ధి, రెడ్డిరాజ్యం, రెడ్డిమడ్డి, కోమటిసాక్ష్యం, కోమటిసరసం, కోమటిసంగీతం, నంబివైద్యం, తంబళజోస్యం, కోమటిపిటికి, కోమటిత్యాగం, కొత్తకోమటిల్లు, కుమ్మరావం, దొమ్మరిపడుచు, దొమ్మరాట, వెట్టిగొల్ల, సాతానివైష్ణవం, సాతానినీతులు, ముష్టత్యం దాసరేఃపదం, సాలిజాంద్ర సభామధ్యే సాతానిః పండితాయతే, బోగంమెరుగు, చికిలింతైశ్వర్యము, కంసాలిపాయిలు, కంసాలిమతము, పంచాణం (నవమ్) వారు, ఒడ్డెమంగలి, శూద్రసమారాధన, పనిలేని మంగలి కథగా ఉంది, తిరుపతిమంగలి, భట్టుపొగడ్త, చాకలిమడతలు, కంసాలి

యెల్లి, మాదిగమల్లి, మాలనేత, మాలనూలు, బెస్తల్లోపెద్ద, నల్లబ్రాహ్మడు, ఎఱ్ఱికోమటి, బాపనఅక్కెమ్మ, కోమటక్కెమ్మ, కంచరగాడిద, వేయిళ్ళ పూజారి, ఇష్టోవా శిష్టోవా యావజ్జీవం హోష్యామి ఇత్యాదులు.

## అవయవవర్గము

(కాయలు) తలకాయ, బుఱ్ఱకాయ, గుండెకాయ, మెడకాయ, మొట్టికాయ, లెంపకాయ, మొలకాయ, పొట్టకాయ, చెమటకాయ, పురుపుటికాయ, కాయకన్ను, తలపండు పగిలింది, మెడజీవాలు, మెడ లాగుతున్నది, వెన్నుపాము విరిగింది, చెంపపగిలింది, జవసత్తువ లుడిగినవి, కాలుసాగింది, వేలుమణిచి లెక్కపెట్టి చెప్పు, వేలువంచలేదు, ముక్కోపము, పుప్పిపల్లు, గొగ్గిపల్లు, చిఱ్ఱవెంట్రుకలు, ఎదుఱురొమ్ము, కడుపునొప్పి, కాళ్ళతీపు, మడమశూల, మీసం మెలివేసినాడు, మీసం దువ్వినాడు, కాలుదువ్వి కజ్జాకొచ్చినాడు, కాలిగుల, జబ్బ చరిచినాడు, జుబ్బనజూరలాడిరి, చెవిలో చీము, డగ్గుతిక, గువ్వగుత్తిక, కుత్తికంటు, తలంబ్రాలు, సేసకొప్పు, రొమ్ము విరుచుకు తిరుగుతాడు, భుజాలు మూడయినవి, మూడో హస్తం ఉంది, ముడ్డికుదురు లేదు, ముక్కు మునగా తిన్నాడు, బుగ్గపోట్లు పొడిచాడు, చీలమండలు, పిక్కబలిమి, డొక్కశుద్ధి, గొంతునొస, చెవిపోటు, చావచఱచినాడు, చావదిన్నాడు, తెగదిన్నాడు, (తెగ ప్రయోగము) కొప్పు, చంకలోబిడ్డ, చంటిబిడ్డ, నిక్కి నీలిగి పండుకొన్నాడు. మూడంకె వేశాడు, కడుపులో నీళ్ళు కదలకుండా వచ్చినాము, గిల్లికజ్జాలు, చెట్టాపట్టాలు పట్టుకువచ్చాను, సెలవివాఱ నవ్వు, తలమాద, తలనాదు, మాడ(డు) ట్టు, నసాళం అంటింది, బుర్రగుజ్జు, బుజాలు కలుపుకొన్నారు, ఆఱోచెవిన పడకుండా, కడిపెడు బిడ్డలు, చెవికొఱికి, మోచెయ్యి, మణికట్టు, మీగాలు, మీ చెయ్యి, చేయాడ లేదు, నోరాడ లేదు, చేతాగాదు వాతాగాదు, పట్టపగ్గాలూ లేవు, కాళ్ళుకడుపులు పట్టుకున్నాను, నీరుమోసుకుంది, ఒళ్ళు నీరుపట్టింది, ఈచకాళ్ళు పడ్డవి, ఊదపొట్ట, బరికితల, పట్టుకొన్నవి చేతులు గావివి కాళ్ళు, కంటికి మంటికి యేకధారగా ఏడ్చాడు, రొంటిగజ్జి, రొంటితీత, ఏనుగుగజ్జి, లోదొడ, మీగడుపు, కంట వత్తివేసుకొన్నాడు, లోగడుపు, పైగడుపు, పరగడుపు, ఆకటిగడుపు, నిండుగడుపు, కడుపుమంట,



బోడితలకుబొడ్డుమల్లెలు, బోడిపెద్దమ్మ, బోడిముండ, కంటినలుసు, కాలిముల్లు, ఒంట్లో సరిగాలేదు, బట్టతల, బుట్టతల, బానకడుపు, ముడ్డిమంట, కడుపుతీపు, కడుపుకోత, లేగడుపు, గుండెపోటు, గుండెనంజు, వెన్నుపీట, చన్నుకుదురు, కంటిపోటు, పంటిపోటు, చెవిపోటు, పీనస, కర్ణకఠోరంగా ఉంది, కాటికి కాళ్ళుసాచుకున్నాడు, ఉక్కిస, బుగ్గపోట్లు, ఒంటిమన్ను నలిపిపెట్టడు, కడుపునిండా అన్నం కంటినిండా నిద్ర ఎఱగడు, తొడపాశము, బుగ్గబూరెలు, నిలువుజీతము, పఱ్ఱవంట, కడుపుపండింది, తెఱ్ఱనోరు, పీకసన్నం, కడతల, (కణత)పణతల,(పణక) పడతల, పందల, ముందల, ముచ్చిలిగుంట, నిడువెంట్రుక నెట్టినాడు, కంటిపుసి కారుతున్నది, చెవిగులివి, నోటిచొల్లు, చొల్లునోటివాడు, నోటిత్రేగుడు, చెంగుమాసింది, బైట ఉన్నది, వెలుపటఉన్నది, చెంబు పట్టుక వెళ్ళింది, రెంటికి వెళ్ళింది, ఒకటికి వెళ్ళింది, బిడ్డకుట్టు, సూకరాలు, మూడుకాళ్ళముసలి, పైలాపచ్చీస్, పాలపొంగు వయస్సు, నూనూగుమీసాలు, మగచెంపలు, దూముడి, నూనెముడి, చెంపకొప్పు, జారుముడి, ముచ్చటముడి, కొండిసిగ, బుఱ్ఱమీసాలు, చిఱ్ఱగడ్డము, పాయగడ్డము, తీతువుకాళ్ళు, బారగాళ్ళు, తలమునకలు, చక్కిలి గిలి, మనసులో మనసు, పాముపరుగు, వీపు విఱిగేటట్లు మోశాడు, పొట్టపగిలేటట్టు నవ్వాడు, పదహారుపళ్ళు బైటపడ్డవి, పొట్టకోసినా అక్షరం ముక్కలేదు, నల్లదబ్బ, చనుమర, చనుబాలు, పలుగురుపు, చనుగురుపు, మెడకంతి, అక్కుగొఱ్ఱు, రొమ్ముల కుంపటి, అంగటిముల్లు, గుండెతాళం, గుండెబల్లెం, ఱొమ్ముగూటం, గొంతుకోత, కొండనాలిక, తొడపాము, చేతికి పుండు పుట్టింది, నీరుచుఱుకు, రాచపుండు, మదపిచ్చి, కంటి అద్దము, కళ్లజోడు, ముక్కద్దం, సులోచనాల జోడు, చెవికొరికాడు, చెవిలో ఊదాడు, రామాకృష్ణా అంటాడు, చీము సీద్రము వదిలింది ఇత్యాదులు.

## జంతువర్గము

కోడికూత, కోడినిద్ర, కోడి కొక్కరింపు, కోడికునుకు, కుక్కమూతిపింద, దాలిగుంజకుక్క, పుంజు కూతపట్టింది, కుక్క బుద్ధి, కుక్కతోక, కుక్క విశ్వాసము, కుక్కజుట్టు, కుక్కపీకులాట, చిఱుత కుక్కలలాగు, చిత్తకుక్కలు, కాట్లకుక్క, పోట్లగొడ్డు, ఊరపిచ్చుక లేహ్యం, పిచ్చిక గూడు, ఆయన బంగారు పిచ్చిక,

గుఱ్ఱపు సవారి నామీద, ఘోటక బ్రహ్మచర్యము, గుఱ్ఱపు వెంద్రుక, వాజీకరణము, సింహస్వప్నము, సింహమధ్యము, సింహకేసరము, సింహముఖము, సింహతలాటము, సింహగర్జనము, సింహాసనము, సింహావలోకనము (సింహము తెలుగుదేశపు జంతువుకాదు గనుక దాని పేర పలుకుబళ్ళు అన్నీ సంస్కృతములే) నక్క జిత్తులు, నక్కెదురు, నక్కను త్రొక్కివచ్చాడు, తోకతెగిన నక్కలా అరిచాడు, నక్కటక్కులు, నక్కవినయము, నక్క వేటగాడు (కథ ఉంది), కొంగలమల్లాయ కొండ (కథ ఉంది), కొంగ కాళ్ళు, కొంగనడక, కొంగమెడ, కొంగరెక్కలు, పిల్లి పొంచుండడం, పిల్లి గుడ్డిదైతే- ఎలుక ఏదోచూపుతుంది, పిల్లి పిండాలు కోరుతుంది, పిల్లిపెంట (కథ ఉంది), కాకిచూపు, కాకిగోల, కాకిపగ, లేడిపరుగు, మేకపోతు గాంభీర్యము, గడ్డం వపన ముచ్చతే (కథ ఉంది), మేకవన్నె పులి, మేకఊపు, మేకలమంద, కంచిమేక, గొఱ్ఱెలమంద, గొఱ్ఱెతలకాయ, కొండగొఱ్ఱె, చింబోతు చీదర, కోతిగంతులు, కుప్పిగంతులు, కోతిచేష్టలు, కోతికొమ్మచ్చులు, కోతిముడ్డి మామిడి, కోతికడుపు, గాడిద కూసినా వదలడు, గాడిదకాళ్ళు, గాడిదకొడుకు, గాడిదగుడ్డు (కథ ఉంది), మన్నుదిన్న పాము, ఎద్దుకేం తెలుసురా పన్నీటివాసన, అవసరమైతే గాడిదకాళ్ళయినా పట్టుకోవలెను. కాకిపిల్ల కాకికి ముద్దు, కాకి ముక్కుకి దొండపండు, కప్పగంతులు, కప్పల తక్కెడ, కప్పల బెక బెక, కంపనుబడ్డ కాకిలాగా, గాడిదవాలకం, గాడిదతన్నులు, గార్ధభస్వరము, గాడిదనడక, పిట్టకడుపు, పిట్టకథలు, పిట్టగూడు, పిచ్చిక గూడువలె ఉంది తల, పిట్టపోరు, ఉడతాభక్తి, కప్పయెలుగు, కప్పపోటు, బావురుకప్ప, గౌళి పలుకు, కోకిలస్వరము, కాకీకోకిలచందము, కొంగముక్కు, చిలుకముక్కు, గరుడముక్కు, కోతులకిచకిచ, జోరీగ, ఎండలో నల్లులు మాడినట్లు మాడినాము, పందిపెంట, పందిబురద, పందినడక, పందికిమల్లే బలిసి ఉన్నాడు, పందికొవ్వు, కోతికికొబ్బరికాయ, కోతిచేష్టలు, పీతబొక్క, మిడతలదండు, సొరముల్లు, చేపకన్ను, సొరకన్ను, డేగకన్ను, జలగపట్టు, ఏ పుట్టలో ఏ పామున్నదో, పులిమీద పుట్ర, అదిగో పులి అంటే అదుగో తోక అంటాడు, గండుచీమపట్టు, చలిచీమల్లే జారినాడు, చిలుకపలుకులు పలుకుతాడు, చిలుకలకొలికి, చిలుకముక్కు చిలుకచెంబు, అంబారీ పుంజు,



దోమతెర, సింహంమెడగంట, ఏనుగుబాట, ఏనుగుకన్ను, గజచర్మం, గజకచ్ఛపాలపోరు, గజస్నానం, గజనిమీలితం, గజనిమ్మపండు, గజయాత, గజగమనం, గజాంతైశ్వర్యం, అజగజాంతరము, గజశ్రద్ధ, గజకబళము, ఏనుగుతుండమంతధార, తీతువుపిట్ట రాయబారము (కథ ఉంది), తుమ్మెద మోత, బొగ్గుల్లో రామచిలక, కోతి కొండెక్కింది, పిట్ట కూతపట్టింది, మిడతంభట్లు జోస్యం (కథ ఉంది) ఇత్యాదులు.

## నిందావర్గం

కజ్జాకోరు, బడాయికోరు, పుంఢాకోరు, తంటాకోరు, లుచ్ఛాకోరు, జంభాలరాయడు, గళగ్రాహిగాడు, గండరగండడు, గందరగోళగాడు, గందరగూళడు, గయ్యాళిగంప (గయ్యాళికంప), కర్మచండాలుడు, అంక చండాలుడు, అగ్గిరాముడు, బుగ్గిరాముడు, సాపాటురాముడు, గుండారాయడు, తిండిపోతు, బుడ్డకేతిగాడు, జుట్టుపోలిగాడు, శుంఠకాయ, భటాచోరు, దేబెన్న, యంబ్రహ్మ, బ్రహ్మకాయ, బడుద్ధాయ, (డభిద్ధాయకు వికృతి), రణపెంకె, గుండుగొయ్య, గజదొంగ, జగాదొంగ, దుంపతెగ, తాడుతెగ, పాడెగట్ట, ధూత్తేరే, చవటకాళ్ళ వెధవ, సన్నాసిరాముడు, దండగరాముడు, చొల్లునోటి వెధవ, దద్దన్న, పెద్దన్న, పెద్దమ్మ, నక్షత్రకుడు, అగస్త్యభ్రాత, రాకాసిగాడు, గోచిపాతరాయడు, యంబేద, కుండగోళకుడు, తొత్తుకొడుకు, లంజకొడుకు, ముండకొడుకు, ముండమోపి, ముండలముఠాకోరు, లొడారిబుచ్చిగాడు, బోకి, పోరంబోకు, వెఱ్ఱివెంగళప్ప, దగుల్బాజీ, పిచ్చిపుల్లయ్య, మొగుడువిడిచిన ముండ, (మబ్బు విడిచినయెండ, వంచివిడిచినమండ), చవటవెధవ, కుంక, ఎద్దుమొద్దు, వత్తుధ, పొట్టలో సున్న, గుండేలుగాడు, చావల్ కరాబి, గుభేలుదస్తుంగాడు, పిచ్చకుంచం, పొట్టపొడిచినా అక్షరం లేదు, పుల్లింగాలు పెడతాడు, గూడుపుఠాణీ, క్షామదేవత, దరిద్రదామోదరుడు, దేశద్రిమ్మరి, త్రాగుబోతువెధవ, కయ్యాలకామి, దద్దిరాముఁడు, దద్దమ్మ, పెద్దమ్మ, శుద్ధ బుద్ధావతారం, పేలుడుగాయి, డాబులరాయడు, దగాకోరు, నిరక్షరకుక్షి, పరమఛండాలుఁడు, ఏడో గ్రహం, శనిగ్రహం, శుక్రాచార్యుడు, ఏకాక్షి, దుండగీడు, పరమమొండి, చెండిమొండి, అబద్ధీకుడు, రుద్రాక్షపిల్లి, గ్రంథసాంగుఁడు, వన్నెలవిసనకఱ్ఱ, కొంగజపంగాడు, కునుకునక్క, సత్యకాలం,

భూకరగాడు, ముక్కోపి, కాకికండ్లు, పాముచెవులు, గాడిదగ్రుడ్డు, గాడిదెలాగు, కంకరపీచు, తారుపుల గంగాధరుడు, నివురుగప్పిననిప్పు, పచ్చిదొంగ, మేకపోతుగాంభీర్యం, పల్లెటూరిగబ్బిలం, కూపస్థమండూకం, బండముండ, అంకులాడి, ఉక్కుపిండము, ఏబ్రేసి, తేభ్యం, దున్నపోతు మహారాజులుంగారు, మొండిఘటం, మొండిశిఖండి, చిసింద్రీగాడు, కండక్రొవ్వు, కండకావరం, దుక్కదుంగ, త్వం శుంఠ అంటే త్వం శుంఠ, నీ యిల్లు నేలగట్ట, నీ బొడ్డుపొక్క, తస్సగొయ్య, తస్సచెక్క, తస్సదియ్య, నీ కడుపుడక, పెండ్లిగొడక, నీతాడూరేగ, నీ కడుపు కందవిత్తుగాను, గుండెలు తీసిన బంటు, కొఱకంచు, చిట్లకొఱవి, పొయ్యేకాలము, ఏడుకాలము, దాని సిగ్గొయ్య, దాని ముండమొయ్య, కొంటె కోణంగి, ఇంటికి జేష్టాదేవి పొరుగింటికి శ్రీమహాలక్ష్మి, పిడివాదము, దబ్బరాయిగిన్నె, సర్వం జగన్నాథం, చదువూ సంధ్యాలేదు, నీతినియమాలు లేవు, కాట్లకుక్క,బండాయానుబ్రూహి, మాటలకు బ్రహ్మకాయ, తెలివి తెల్లవారింది, తెలివి ఒకరిసొమ్మా ఓ బెస్త గురవమ్మా, అచ్చోసిన యాంబోతు, దండించే దాతలేడు – మర్దించే మామలేడు, చిచ్చుఱపిడుగు, చిట్టిపిడుత, మొద్దురాచిప్ప, సన్నికలురాయి, కొరవిదాలి, పిసినిగొట్టు, జగజెట్టి, అసంబద్ధప్రలాపి, అధిక ప్రసంగి, చదువు దిగనాసిల్లిపోయింది, కొసవెఱ్ఱి, దిష్టిపిడతలా తలకాయ నీవూను, చింతచెట్టుకు గట్టిన చిల్లిడబ్బా, అడ్డాలపాప, శకునాలపక్షి, అబ్బే, ఛాఛా, ఛీఛీ, కండచీమ, చలిచీమ, పున్నతేలు, నంగనాచి, పరమానందయ్యశిష్యులు, పానకంలోపుడక, కప్పలతక్కెడ, పత్తిత్తు, పిండివంటలు పిడకమంటలు, నీ తలకాయ, బుద్ధిగడ్డితిన్నది, చదువుచట్టు బండలైంది, తరగనిదుంప, దాష్టీకప్పంతులు, దేవాంతకుడు, ముళ్ళముప్పి, గచ్చపొద, కొఱకరానికొయ్య, మొప్పెకాయ, ఆకతాయి, ఆతతాయ అగ్రపాకం, ముంగిసానమ్మ, బొగ్గుల్లో రామచిలుక, చెవులుతెగినవెధవ, చేతాగాదు వాతాగాదు, తిరుగుబోతు, పీత్వాగాడు, మెడసన్నంమింటడు, కైంకర్యపరుడు, శుష్కప్రియాలు, శూన్యహస్తాలు, రాలుగాయ, నీ నోట్లోకరక్కాయ, దడిగాడు వానసిరా, తికోడేవానసిరా, షాకోత్వమిస్తేగాడు, అడ్డగంధం బుడ్డతీర్థం, మొండి గురోర్బండశిష్యః, గంపశ్రాద్ధం, నీ శ్రాద్ధం, నీ బొడ్డుపొక్క, పెండ్లీ పెటాకులూను, తిక్కశంకరయ్య, కథలకామమ్మ, ఏడుపుమూతి పెద్దమ్మ, ఏడ్చి మొహం



